"యెరూషలేము యొక్క క్షేమము కొరకు ప్రార్థన చేయుడి." కీర్తన 122:6

బైబిలు గ్రంథ చారిత్రాత్మక ప్రదేశాలకు పవిత్ర యాత్ర

(12 రోజులు)



రెవ. డా. కోన శౌరిబాబు గారు, Ph.D. (U.S.A.), D.Min., D.D., G.D.M.S (U.K.)

ఈ పరిశుద్ధ యాత్రలో పాల్గొని ప్రతీ పవిత్ర స్థలము యొక్క చారిత్రాత్మక ఆధారాలు, భూగర్భ శాస్త్ర పరిశోధన అంశాలు, శాస్త్రీయ ఋజువులు, ఆధ్యాత్మిక భావాలు వివరిస్తారు.

Zion, 104/113, Santhome High Road, CHENNAI - 600 028
Tel : 044-24613187 / 044-65367077 / 044-24620349
Mobile : 094440 18408 / 094443 15016
E-mail : konasbabu@hotmail.com

A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ పేజీలు : 14 సంపుటి : 5 సంచిక : 219-220

# భగ్గుమంటున్న భూగోళం పొంచిఉన్న అంతం

## క్రైస్తవ సంఘం ముందున్న పెను సవాల్

రానురాను ఏ ఏటికాఏడు వాతావరణం వేడెక్కుతోంది. ఋతువులు క్రమం తప్పాయి. వాటి వ్యవధిలోనూ పెను మార్పులొచ్చాయి. భూ వాతావరణం ఇలా వేడక్కడాన్నే 'గ్లోబల్ వార్మింగ్' అంటూ శాస్త్ర వేత్తలు ఎప్పటికప్పుడు 'వార్నింగ్స్' ఇస్తూనే ఉన్నారు.

నీటి ఎద్దడి, కరువులు, తుఫానులు, భూకంపాలు, సునామీలు చివికి మనిషి బ్రతకడానికి అవసరమైన గాలి కలుషితం ఇవన్నీ గ్లోబల్ వార్మింగ్ పర్యవసానాలే. ఒక ప్రక్క నీరు లేక భూమి ఎండి ఎడారిగా మారుతుంటే మరో ప్రక్క హిమ ఖండాలు కరిగిపోయి సముద్ర నీటి మట్టం పెరిగి భూభాగం భారీ కోతకు గురి అవుతోంది. దీంతో భూమిపై తీవ్ర ఆహార కొరత ఏర్పడి దారుణ కరువు పరిస్థితిని ఎదుర్కోవలసిన దుస్థితి మానవాళికి ఎదురవ్వబోతోంది. ఇప్పటికే మునుపెన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా ఈ శతాబ్ధపు అంతానికి భూ సగటు ఉష్ణోగ్రత మరో మూడు డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణుల అంచనా. ఇప్పుడున్న ఉష్ణోగ్రతలకే ఆందోళన వ్యక్తం చేస్తున్న శాస్త్రవేత్తలు తాజా నివేదికలతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ పరిస్థితికి కారణం ప్రకృతి కాదు. కచ్చితంగా మనిషే. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి, ఆధునీకరణల పేరుతో దేవుడు మానవాళికి బహుమానంగా ఇచ్చిన ఈ ప్రకృతికి తూట్లు పొడిచిన పాపం ముమ్మాటికీ మనిషిదే. కనుక ఇప్పటికైనా మనం మేల్కొనాలి మన తరువాతి తరానికి మరి కొన్ని సంవత్సరాలైనా మంచి వాతావరణాన్ని, వనరులను మిగల్చాలి. ప్రకృతి (మిగతా భాగం 11లో)

## ప్రపంచ దేశాల సమైక్యత సదస్సుకు హాజరైన ఎఐఐసి బిషప్ సెబాస్టియన్

- విదేశాలలో డయాసిస్ స్థాపనకు సుముఖత
- అర్హులైన ఇండిపెండెంట్ కాపరులకు నెలనెలా గౌరవవేతనం
- 'క్రైస్తవ సమాజం'తో బిషప్ హ్యారి సెబాస్టియన్

*ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'*

**హైదరాబాద్ :** నేటి విపత్కర దినాల్లో ప్రపంచంలోని క్రైస్తవ నాయకులు అందరూ ఐకమత్యంతో జీవించాలని, శాఖాపరమైన బేధాలు లేకుండా అందరూ కలసికట్టుగా ఉండి,ఆత్మల రక్షణార్థమై పాటుపడాలని అందరూ ముక్త కంఠంతో ఎలుగెత్తి చెప్పారు.



పాల్ యాంగి చోవ్ మనవడు రెవ. డా॥ డేవిడ్ యాంగి చోవ్‌తో సెబాస్టియన్

మే 10 నుండి 14వ తేది వరకు 5 రోజుల పాటు జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన '2010 గ్లోబల్ మిషన్ కన్సల్టేషన్ సెలబ్రేషన్స్' కి 'ఆలిండియా ఇండిపెండెంట్ చర్చెస్ డయాసిస్' (ఎఐఐసి) తరపున బిషప్ డా॥ హ్యారి సెబాస్టియన్ హాజరై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన 'క్రైస్తవ సమాజం'తో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత దైవజనుడు పాల్ యాంగిచోవ్ మనవడైన రెవ.డా॥ డేవిడ్ యాంగి చోవ్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి 180 దేశాల నుండి నాలుగు వేల మంది క్రైస్తవ నాయకులు పాల్గొన్నట్లు సెబాస్టియన్ తెలిపారు. ప్రతి ఏటా వివిధ దేశాలలో నిర్వహించే ఈ సదస్సు ఈ ఏడాది జపాన్‌లోని టోక్యో నగరంలో సన్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిందన్నారు. (మిగతా 3లో)

■ 'క్రైస్తవ సమాజం' ఎఫెక్ట్

## ఏలూరు సమాధుల తోట అక్రమాలకు అడ్డుకట్ట

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు క్రైస్తవ సమాధులతోట వ్యవహారంలో గతకొన్నేళ్ళుగా జరుగుతున్న అక్రమాలను 'క్రైస్తవ సమాజం' వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. వరుస కథనాలతో గత కొన్ని శీర్షికలపాటు వెలుగు చూపిన అక్రమాలపై సేవకుల్లో సరైన స్పందన కలిగిన దాఖలాలు లేకపోయినప్పటికీ విశ్వాసులు మాత్రం స్పందించారు. (మిగతా భాగం 2వ పేజీలో)

# 'ప్రపంచ ప్రార్థనా దినం' కు అపూర్వ స్పందన

## దేశంలో, రాష్ట్రంలో పలు చోట్ల జరిగిన ప్రత్యేక ప్రార్థనలు

## విశేష సంఖ్యలో పాల్గొన్న విశ్వాసులు

ప్రపంచ క్రైస్తవులు జీవముగల దేవుని సన్నిధిని తమ్మును తాము తగ్గించుకొని, తమ దోషములను ఒప్పుకొని దేవునితో సమాధానపడి, హింసించబడుచున్న క్రైస్తవ సంఘం కోసం, సమస్త మానవాళి రక్షణ కోసం, ప్రపంచ శాంతి కోసం మెరుగైన మానవ సంబంధాల కోసం ఆయన సన్నిధిలో ఏక మనస్సుతో గోజాడిన సుదినం మే 23 ఆదివారం. దిక్కులు పిక్కటిల్లేలా తోటి మానవాళి క్షేమం కోసం దేవుని సన్నిధిలో ప్రార్థించే ఒక పెద్ద గుంపు ఏదైనా ప్రపంచంలో ఉందంటే అది క్రైస్తవ సమాజం మాత్రమేనని మే 23వ తేదిన జరిగిన 'ప్రపంచ ప్రార్థనా దినం' రుజువు చేసింది. ఈ భూగోళంపై ఉన్న ఇంచుమించు అన్ని దేశాలలోను ఏదో ఓ మూల ఆ రోజు ప్రార్థనలు జరిగాయి. సంపన్న దేశాలని, పేద దేశాలన్న బేధం లేదు. సంఘ శాఖా బేధాలను పక్కనబెట్టి ఏక మనస్సుతో ముక్తకంఠంతో దేవుని సన్నిధిలో క్రైస్తవ విశ్వాసులు చేసిన కన్నీటి (మిగతా 7లో..)

## గలిలయలోని కానాలో మొట్టమొదటి భారతీయ క్రైస్తవ వివాహం



వార్త 3వ పేజీలో...



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మక క్రైస్తవ సంఘం 'గోదావరి డెల్టా మిషన్' (GDM) చరిత్రను శాస్త్రీయంగా పరిశోధించి ఆంధ్రా యూనివర్సిటీ చరిత్ర విభాగంలో డాక్టరేట్ సాధించి రాష్ట్ర గవర్నర్ గౌ॥శ్రీ ESL నరసింహన్ చేతులమీదుగా పురస్కారం అందుకొని దేవునికి మహిమకరంగా, క్రైస్తవ సమాజానికి గర్వకారణంగా నిలిచిన మా కుటుంబ సభ్యుడు డా॥ గొల్ల ప్రకాశ్‌బాబు కు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు. డా॥ ప్రకాశ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రార్థిస్తూ...ఆకాంక్షిస్తూ...

శుభాకాంక్షలు

డా॥ గొల్ల ప్రకాశ్‌బాబు
M.A (History), M.A (Education), LL.B, Ph.D.
Lecturer in History
Mrs. AVN College, Visakhapatnam
Mobile : 9866005045



గొల్ల బాబూరావు, MLA పాయకరావుపేట నియోజకవర్గం | గొల్ల జయానందరావు ఏరియా మేనేజర్ ఎఫ్‌సిఐ | Prof. గొల్ల జ్ఞానయ్య డీన్ : అకడమిక్ ఎఫైర్స్ (AU)

తల్లి : శ్రీమతి మాణిక్యం గొల్ల | భార్య : శ్రీమతి ఎస్.పద్మ M.Sc., B.Ed., SBI, AU Campus | కుమార్తె : బేబి దివ్య చైతన్య

అన్నయ్యలు : గొల్ల సామ్యూల్ గొల్ల డేవిడ్ ప్రభాకర్
వదినలు : విజయలక్ష్మి (భవానీపురం) సూజన్ (టీచర్, ఎమ్‌పిపి స్కూల్)
కుమారుడు : డేవిడ్ బూన్ కుమార్తెలు : రూత్, హన్నా

సోదరి : పీతల ప్రసన్న కుమారి బావ : రాజశేఖర్ (పంచాయితీ రాజ్, తణుకు)
కుమారులు : సన్నీ, బన్నీ
సోదరి : పారుపల్లి ఎస్తేర్‌రాణి బావ : యేసురత్నం
సెక్ (AELC చర్చి), కో-ఆపరేటివ్ బ్యాంకు సెక్రటరీ - ఆచంట

మామయ్యలు :
నేలపూడి లక్ష్మణరావు - భాగ్యవతి (ఎస్‌బిఐ-పెనుగొండ)
ఏలూరి చంటబ్బాయి - సుజాత (పాలకొల్లు)
మాసుకొండ ఫ్యామిలీస్ (హైదరాబాద్)
వి. రవిబాబు, స్టీల్ ప్లాంట్, వైజాగ్
పితాని సత్యం రాజారావు & ఫ్యామిలీ

Prof. గొల్ల ముత్యాల దర్శన్, (AU) ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ HRM
Prof. T.S.V ప్రసాదరావు Rtd. ప్రొఫెసర్- ఏసీ కాలేజ్, గుంటూర్
మాకే భూషణం (మాజీ సర్పంచ్) వేములగిరి
డి. హెన్రీ ఎడ్వర్డ్, HOD in History వైయస్ కాలేజ్, నర్సాపురం
రీసెర్చ్ స్కాలర్స్ (AU)

# యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్-రాజమండ్రి నూతన ఆవిర్భావం

జాన్ జి.టి.రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా

**రాజమండ్రి** (తూ॥గో॥జిల్లా) : రాజమండ్రి క్రైస్తవులకు సేవ చేసేందుకే 'ఐక్య క్రైస్తవ సమాఖ్య-రాజమండ్రి' (యుసిఎ)ఆవిర్భవించిందని యుసిఎ నూతన కమిటీవారన్నారు. స్థానిక బైబిల్ ప్లేస్ ఆవరణలో ఏప్రిల్ 5వ తేది సోమవారం ఈ యుసిఎ నూతన కమిటీని వెల్లడించారు. యుసిఎ గౌరవాధ్యక్షులుగా రెవ.డా॥ టి. అబ్శాలోమ్, చీఫ్ ప్యాట్రన్‌గా రెవ.డా॥ ఎన్.విజయరాజు, ప్రెసిడెంట్‌గా కె. ప్రభాకరరావు, వైస్ ప్రెసిడెంట్స్‌గా రెవ.జి.డేవిడ్ నెల్సన్




బాబు, రెవ.కె.సోల్మన్ చక్రవర్తి, సెక్రటరీగా కె.స్టీవెన్‌సన్, జాయింట్ సెక్రటరీగా పి. రాజ్‌కుమార్‌బాబు, ట్రెజరర్‌గా రెవ.డా॥ జి.జె.ఆనందరాజు, జాయింట్ ట్రెజరర్‌గా జి. సతీష్‌బాబు, అడ్వయిజరీ బోర్డులో లెఫ్టినెంట్ కర్నల్ ఆర్ ఆశీర్వాదం, ఫాదర్ కె. రాజశేఖర్, ఫాదర్ డి. పరంజ్యోతి, జె.రాజారావు,వి.ఎ.లారెన్స్, బి.కృపారావు, పి.జాన్ విల్సన్, ఆర్.పి. ప్రసన్నకుమార్, పి.పీటర్ అగస్టస్, బిషప్ కె. స్టీఫెన్ డేవిడ్, శ్రీమతి లిల్లీ చొప్పల, రెవ. కె. స్వతంత్ర కుమార్, రెవ. ఎన్.షారోన్ కుమార్, బ్రదర్ ఇ. షద్రక్, రెవ.డా॥ టి.ఆర్థర్ ప్రసాద్, రెవ.ఆర్యే శ్రీకాంత్, టి.అబ్రహం లింకన్, జయశీలరావు తదితరులుండగా ఎగ్జిక్యుటివ్ బోర్డు సభ్యులుగా జి.ఆనంద్, ఎస్.సునత్ బాబు, పి.జాకబ్, కె. జాన్‌మోజస్, పి.జె.వి. ప్రసాద్, ఎ.రవికుమార్, ఓ. సుందర్ ప్రకాష్, శ్రీమతి ప్రసన్న సుదర్శనం, కె.సునీల్ లయోనెల్, జి. జాన్సన్, జి. మార్టిన్ ఎస్. కుమార్, ఎ. డేవిడ్ విల్సన్, ఎ. షారోన్‌సన్, బి.రాజశేఖర్, ఆర్.విన్‌స్టన్ చర్చిల్, దేవసహాయం, వి.వాట్స్, జార్జి, రెవ.బి.మైఖేల్ బాబు, సి. రాజరత్నం, ఆర్.మాణిక్యాలరావు, ఎ.సుందర్ ప్రకాష్, జి.సత్యం, ఎస్.ఏసురత్నం, రాజ్‌కుమార్, జాన్ జాకబ్, రెవ.డా॥ విజయరత్నం, ఎమ్.రమేష్‌కుమార్, రెవ.కె.జోసెఫ్ ఎడ్వర్డ్స్, వి. రాజశేఖర్, రెవ. జాన్‌వెస్లీ, రెవ. అబ్రహాం, పాస్టర్ పి.ఎజ్రా, కె.శామ్యూల్ రాజు, రెవ.మైఖేల్, రెవ. ప్రభుదాస్, రెవ. పి.బాబూరావు, పాస్టర్ పి.హనోక్, పాస్టర్ కిషోర్ కుమార్ తదితరులున్నారు.

రాజమండ్రికి సమ స్యగా మారిన సమాధుల తోట స్థలం కొరత విషయాన్ని యుసిఎ ఆవిర్భవించిన అనతికాలంలోనే అనగా ఏప్రిల్ 11వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె. రోశయ్య దృష్టికి తీసుకెళ్ళారు. రాజమండ్రి ఆర్ & బి గెస్ట్‌హౌస్‌లో అమలాపురం ఎంపీ జి.వి.హర్షకుమార్, స్థానిక ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్‌రావు సమక్షంలో క్రైస్తవుల సమస్యలపై ఒక వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ముఖ్యమంత్రికి అందజేసిన వినతిపత్రంలో పట్టణ క్రైస్తవులకు 10 ఎకరాల సమాధుల స్థలం కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ మాదిరిగానే క్రైస్తవుల భద్రత, అలాగే క్రైస్తవుల ఆస్తుల భద్రతకై ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో క్రైస్తవులను భర్తీ చెయ్యాలని, దళిత క్రైస్తవులను ఎస్సీ జాబి తాలో చేర్చాలనే డిమాండ్లున్నాయి.

అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ అధ్యాపకునిగా రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్న రాజమండ్రి గవర్నమెంటు జూనియర్ కాలేజీ లెక్చరర్ బేతపూడి కృపారావును యుసిఎ ఘనంగా సత్కరించింది. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ కమిటీ ప్రెసిడెంట్ కోలమూరి ప్రభాకరరావు ఇటీవల అస్వస్థతకు గురయ్యారని, దళిత క్రైస్తవ నాయకుల ఆరోగ్యం కొరకు క్రైస్తవ నాయకులంతా ప్రార్థనలు చేస్తున్నారని, ఆయన మెరుగుపడ్డ వెంటనే కార్యక్రమాలు వేగవంతం చేస్తామన్నారు.

# కార్యవర్గ తొలి సమావేశంలో కార్యాచరణ కమిటీలు ఏర్పాటు

స్థానిక ఆనం వెంకటప్పారావు రోడ్డులోని శ్రీనివాసనగర్ నందు గల యుసిఎ ప్రధాన కార్యాలయంలో


కార్యవర్గ తొలి సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు

మే 13వ తేదిన యుసిఎ అధ్యక్షులు కోలమూరి ప్రభాకర్ అధ్యక్షతన యుసిఎ-రాజమండ్రి కార్యవర్గ తొలి సమావేశం విజయవంతంగా జరిగింది.

ఈ సమావేశంలో యుసిఎ కార్యాచరణను రూపొందించడంతోబాటు వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా కార్యక్రమాలు ఆ కమిటీలకు అప్పగించడం జరిగిందని జనరల్ సెక్రటరీ స్టీవెన్‌సన్ తెలిపారు. సమావేశానికి రెవ. డా॥ అబ్శాలోమ్, రెవ. నెల్సన్ బాబు, రెవ.సాల్మన్ చక్రవర్తి, రెవ. డా॥జి.జె. ఆనంద రాజు, ఫాదర్ పరంజ్యోతి, పి.రాజ్‌కుమార్‌బాబు మొదలగు ఆఫీస్ బేరర్స్‌తోబాటు 40 మందికి పైగా బోర్డు డైరక్టర్లు హాజరై తమ సంపూర్ణ సహకారాన్ని ప్రకటించినట్లు ఆయన తెలిపారు.


కార్యవర్గ తొలి సమావేశం

# 'క్రిస్టియన్ రైట్స్ సేఫ్టీ నెట్ ఫౌండేషన్' జిల్లా కమిటీల ఏర్పాటు

కె. జాన్ కృపారావు, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', విఆర్‌పురం, ఖమ్మం

**భద్రాచలం** (ఖమ్మం జిల్లా) : 'క్రిస్టియన్ రైట్స్ సేఫ్టీ నెట్ ఫౌండేషన్' (సీఆరెస్ఎన్ఎఫ్) హైదరాబాద్ వారు ఏర్పాటు చేసిన జిల్లా పాస్టర్ల సదస్సు మే 10వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక రాజుపేట కాలనీలోని సీఆరెస్ఎన్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు రెవ. టి.ఆర్.రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా రెవ. సిహెచ్. విజయ మోహన్, ఉపాధ్యక్షులుగా రెవ. కె. ప్రదీప్తం, జనరల్ సెక్రటరీగా రెవ. కె.సాల్మన్‌రాజు, జాయింట్ సెక్రటరీగా రెవ.వి.బి.సాహు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ టి.థామస్‌కుమార్, పబ్లిసిటీ సెక్రటరీగా రెవ. ఆర్.మార్కు ఎన్నికయ్యారు.

ఈ సంస్థ ద్వారా దైవసేవకులకు అనేక విధాలుగా సహాయమందజేస్తామని సంస్థ నాయకులు చెప్పినట్లు సమాచారం.

# నూతన మందిరానికి పునాది రాయి వేసిన సిస్టర్ విమలారెడ్డి

**కొంతమూరు** (రాజమండ్రి, తూ॥గో॥జిల్లా) : నూతనంగా నిర్మించ తలపెట్టిన అంతియొకయ ప్రార్థన మందిరానికి దివంగత ముఖ్యమంత్రి డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి సోదరి శ్రీమతి బి.విమలారెడ్డి ప్రార్థనాపూర్వకంగా పునాది రాతిని వేసారు. జూన్ 9వ తేది ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎవరైతే ప్రభువును ఆరాధిస్తారో వారందరి హృదయాలు దైవ మందిరాలుగా దేవుని దృష్టిలో ఉంటాయన్నారు. 'నా (దేవుని) మందిరము సమస్త జనులకు ప్రార్థనా మందిరమనబడును' అని చెప్పబడినట్లుగా ఆయన మందిరంలో చేరిన ఎవరికైనా శాంతి సమాధానాలు దొరుకుతాయి కావున ప్రతి ఒక్కరు కుల మత జాతి బేధం లేకుండా దైవసన్నిధికి చేరి ఆయనను స్తుతించి ఆరాధించాలని కోరారు.

ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఎఐసిసి) మీడియా ఇన్‌ఛార్జి గుత్తుల సాల్మన్ దొర, రాజమండ్రి యుసిఎ ప్రెసిడెంట్ కోలమూరి ప్రభాకరరావు, జనరల్ సెక్రటరీ స్టీవెన్‌సన్, కృపా మినిస్ట్రీస్ అధినేత టి.జాన్ వెంకటరత్నం, అంతియొకయ సంఘ స్థాపకులు జి.ప్రభుదాస్ స్థానిక సంఘ కాపరి ఎవప్రా, సంఘం సహోదరీలు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


నూతన మందిరానికి పునాది రాతిని వేస్తున్న సిస్టర్ విమలారెడ్డి మరియు స్థానిక సంఘ కాపరులు, క్రైస్తవ నాయకులు

# ఏలూరు సమాధుల తోట అక్రమాలకు అడ్డుకట్ట

(**మొదటి పేజీ తరువాయి**) నగరంలోని రెండు పేటల్లో నివసిస్తున్న విశ్వాసులు సమాధి చేయడానికి ఎవరికీ డబ్బులు చెల్లించమని ఖరాఖండిగా చెప్పారు. ఇక్కడ చనిపోయిన వారి బంధువుల వద్ద రూ.500/–, రూ.1000/–లు సమాధి చేసినందుకు గాను కమిటీ పేరుతో వసూలు చేసేవారు. ఇటీవల నలుగురు విశ్వాసులు ప్రభువునందు నిద్రించారు. వారి భౌతికకాయాన్ని భూస్థాపన చేసేందుకు సమాధుల తోటకు వెళ్ళగా అక్కడ కాపలా ఉండే కమిటీ తాలూకు వ్యక్తి లూకా సమాధి చేసేందుకు గాను డబ్బు కట్టమన్నాడు. అయితే మేమెందుకు కట్టాలి, మేము కట్టిన డబ్బుతో అభివృద్ధి ఏమైనా జరుగుతుందా? ఇంతకాలం వచ్చిన డబ్బుతో ఏంచేసారంటూ ఎదురు తిరిగారు. దీంతో చేసేది లేక గొయ్యి తవ్వినందుకు మాత్రం రూ.200/– తీసుకుని సరిపెట్టుకున్నారు. ఇలాంటి సమస్యలపై స్పందించాల్సిన అసోసియేషన్లు, యూనియన్లు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఇక ముందు ఎవరు చనిపోయినా ఎవ్వరికీ డబ్బులు ఇచ్చేది లేదని వారు హెచ్చరించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సమాధుల తోట వ్యవహారంపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించగా ఇంత వరకు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడంపై కొందరు పాస్టర్లు సదరు విషయంపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇక్కడ కమిటీ పేరుతో జరుగుతున్న అక్రమాలు నగరంలో అందరికీ తెలిసినా ఎవరూ ఏమీ తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. పాలక కమిటీ పాత రికార్డులను, దాని తాలూకా సొమ్ములు ఏంచేసారో ఎవ్వరికీ చెప్పకుండా మరో నూతన కమిటీని ఏర్పాటు చెయ్యడం ఏమిటో ఎవరికీ అంతు చిక్కడంలేదు. కమిటీలోని సభ్యులకోసం వారి మారు మనస్సు కోసం ప్రార్థన చేద్దాం.


హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్ - కాశీపట్నం నిర్వహించు

## హెర్మోన్ బైబిల్ కాలేజ్



**2010-2011 సంవత్సరమునకు అడ్మిషన్లు జరుగుచున్నవి**

ప్రత్యేకతలు :

- ట్రైనింగ్ పూర్తయిన అనంతరం విలువైన సర్టిఫికెట్‌తోబాటు స్త్రీలకు ఉచితముగా టైలరింగ్ మిషన్, పురుషులకు సేవా పరిచర్య నిమిత్తం సైకిల్ ఇవ్వబడును.
- కోర్సు కాలంలో హెర్మోన్ చర్చెస్‌లో అనుభవజ్ఞులైన దైవసేవకులచే ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.
- విజయవంతంగా కోర్సు పూర్తిచేసినవారికి 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' పరిచర్యలలో అవకాశం కల్పించబడును.
- స్త్రీ, పురుషులకు వేరువేరు హాస్టల్ వసతి కలదు.
- ఉచిత భోజన సదుపాయములు ఇవ్వబడును.
- ప్రతి నెల స్టైఫండ్ రూ.250/- ఇవ్వబడును.
- కోర్సు కాలంలో స్త్రీలకు టైలరింగ్ నేర్పబడును.
- పురుషులకు సంగీత వాయిద్యములు నేర్పబడును.

1 సం॥ము డిప్లొమా కోర్సు : డిప్లొమా ఇన్ థియాలజీ (డి.టిహెచ్)

జూన్ నెల నుండి క్లాసులు ప్రారంభం

విద్యార్హత : 10వ తరగతి పాస్/ఫెయిల్ మరియు ఆపైన చదివినవారు.

వివరములకు :

**రెవ. జోసెఫ్‌రాజు కామానపల్లి** B.Sc., B.Th., B.D

ఫౌండర్ & ఛైర్మన్, 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్'
సరిపల్లి (పోస్ట్) – 534 275
నర్సాపురం మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 9959668947


'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com




# భ్రమలు తొలగించాలి

నాలుగు చినుకులు పడి నేల చల్లబడిందనుకొని సంబరపడిపోయే అల్ప సంతోషంలో మునిగి అందరిలా మన ముందున్న ముంచుకొచ్చే ప్రళయాన్ని మరచిపోరాదు. దేవుని వాక్యంలో చెప్పబడిన ప్రతిది పొల్లు పోకుండా నెరవేరుతున్నది. దానిలో ప్రధానమైనది భూగోళం వేడెక్కడం. దానినే మనవాళ్ళిప్పడు 'గ్లోబల్ వార్మింగ్' అని నామకరణం చేసారు. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి మాటున ముంచు కొచ్చిన ఈ ప్రమాదం ఏ అభివృద్ధి కోసం అహోరాత్రులు శ్రమిస్తున్నాడో ఆ మానవాళి మనుగడను, ఒక్క మాటలో చెప్పాలంటే జీవరాశి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోందంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇది వాస్తవం. మానవుడు తన శాస్త్ర పరిజ్ఞానంతో తన జీవనశైలిని సమూలంగా ప్రభావితం చేసుకొని వెనక్కి తీసుకోలేని తప్పలు పుష్కలంగా చేసేసాడు. తన సదుపాయాలు, ఆధునిక జీవన శైలిని ఇక ఏ పరిస్థితుల్లోనూ మానుకోలేని, మార్చుకోలేనంతగా వాటితో పెనవేసుకుపోయాడు. చివరికి పెనుప్రళయం ముంచుకొస్తుందని తెలిసినా వాటి నుండి బయటపడలేని నిస్సహాయతలో సగటు మానవుడు జీవిస్తున్నాడు.

జీవపు డంబం మానవాళిని ఆవరించి ఉంది. అల్పకాల జీవితానికి ఎన్నో సౌకర్యాలు కల్పించుకుంటూ, జీవ రహస్యాన్ని సహితం ఛేదించి, మననాన్ని శాసించి కడకు తానే దేవుడైపోవాలన్న ఉబలాటంతో ముందుకెళుతున్నాడు. సైన్స్ ఎంతో సాధించిన మాట వాస్తవంలా కనిపించినా మానవాళి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్న ముంచుకొచ్చే మహాప్రళయానికి కూడా ఆ సైన్సే కారణమన్న విషయం మానవాళికి విధితమైనా ఏమి చెయ్యాలో తోచని నిస్సహాయతను కప్పిపుచ్చుకొనే ప్రయోగాలలో పడ్డాడు. తన సౌకర్యం కోసం తాను సృష్టించుకున్న వాటిని పొదుపుగా వాడాలి, కొన్నిటిని నిషేధించాలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. దేవుని వెఱ్ఱితనంతో కూడా సమానం కాని ఈ మానవ జ్ఞానం (1కొరింథీ.1:25) తమకు కొత్త జీవితాన్ని, శాస్వతజీవాన్ని ప్రసాదిస్తుందన్న భ్రమలో ప్రజలు బ్రతుకుతున్నారు. కాని అదే జ్ఞానం సృష్టించిన ఫలితాలు ఈ భూమిని అగ్నిగుండంగా మార్చేస్తాయన్న చేదు నిజం తెలిసి కూడా తమ జ్ఞానమని తలస్తున్న సైన్స్‌పై ఉన్న మమకారాన్ని, గుడ్డి నమ్మకాన్ని మనిషి వదులుకోలేక పోతున్నాడు.

'అంత్య దినములలో అపహాసకులు అపహసించుచువచ్చి, తమ స్వకీయ దురాశల చొప్పన నడుచుకొనుచు, -ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభముననున్నట్టే నిలిచియున్నదే అని చెప్పదురని **మొదట మీరు తెలిసికొనవలెను.** ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్ళలో నుండియు నీళ్ళవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెనినియు **వారు బుద్ధిపూర్వకముగా మరతురు.** ఆ నీళ్ళవలన అప్పడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను. అయితే **ఇప్పడున్న ఆకాశమును భూమియు** భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు **అగ్ని కొరకు నిలువచేయబడినవై,** అదే వాక్యమువలన భద్రము చేయబడియున్నవి.

ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరములవలెను, వెయ్యిసంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి. కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, **అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు,** మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు. అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును, **పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును**. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచ భూతములు మహా వేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశములకొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివశించును.' (1పేతురు 3:3-13).

కనుక దేవుని వాక్యపు శక్తిని ఆశ్రయించిన మనం ప్రజలను వారి భ్రమల్లో నుండి బయటకు తీసుకురావాలి. దేవుని వాక్యం ఎంత సత్యమో తెలియజెపుతూ భూగోళం అంతం గురించి దేవుని వాక్యం ఏంచెప్పిందో అవి ఎలా నెరవేర్పులోకి వచ్చాయో, వస్తూ ఉన్నాయో, రానున్నాయో వివరించాలి. ఎంతసేపూ జీవపు డంబాన్ని పెంపొందిచే స్వస్థతలు, ఈ లోకసంబంధమైన ఆశీర్వాదాల గురించేకాక దేవుడనుగ్రహించే నిత్య మహిమ రాజ్యం, నిత్యజీవం గురించి విడమరిచి చెప్పాలి. దేవుని మాటలను విశ్వసించకపోతే ముంచుకొచ్చే విపత్తు ఏమిటో తేటతెల్లం చేయాలి. అప్పడే ఈ భూమి అంతరించే లోపు అనేక మందిని ప్రభువు రాజ్యానికి సిద్ధపరచగలుగుతాం. నిత్యనరకాగ్ని నుండి తప్పించ గల్గుతాం. దేవుడు మనకిచ్చిన చిట్టచివరి ఆజ్ఞను నెరవేర్చినవారమౌతాం.

అదే సమయంలో దేవుడు మనకిచ్చిన ఈ సృష్టిని ఎలా కాపాడుకోవాలో, బాధ్యతగా వ్యవహరించాలో తెలియజెప్పాల్సిన అవసరం కూడా క్రైస్తవ సంఘంపై ఉంది. భూమిని సర్వనాశనంచేస్తున్న ఘోరమైన విషపూరిత వ్యర్థాలను విడుదలచేసే వస్తువుల వాడకాన్ని నియంత్రించుకొనేలా ప్రజలను ప్రభావితం చెయ్యాలి. పర్యావరణను,ఈ సర్వసృష్టిని పరిరక్షించాల్సిన బాధ్యతను దేవుడు మానవునికే ఇచ్చాడని మరచిపోరాదు.




# గలిలయలోని కానాలో మొట్టమొదటి భారతీయ క్రైస్తవ వివాహం!

***(మొదటి పేజీ ఫోటో వార్త) '....గలిలయలోని కానాలో, యేసు ఈ మొదటి సూచక క్రియను చేసి తన మహిమను బయలుపరచెను; అందువలన ఆయన శిష్యులు ఆయనయందు విశ్వాసముంచిరి.' (యోహాను 2:1-11)***

పై వాక్యం చదవని పెళ్ళి పెళ్ళే కాదు. ఆ వాక్యం గుర్తు చేయని పెళ్ళి ప్రసంగం పెళ్ళి ప్రసంగమే కాదు! క్రైస్తవ వివాహమంటే ఈ వాక్య భాగం చదివి తీరాల్సిందే. వివాహ వ్యవస్తను దేవుడు నియమించాడనీ దానిని ఆయన పవిత్రపరచి ఘనపరిచాడని ప్రభువైన యేసు క్రీస్తు స్వయంగా తన మొదటి సూచక క్రియను చేసి తెలియజెప్పిన ఓ అద్భుత సందర్భమది. అందుకే ఆ వాక్యానికి క్రైస్తవ వివాహంలో అంతటి ప్రాముఖ్యత. అక్కడ పెళ్ళి కుమారుడెవరో, పెళ్ళి కుమార్తె ఎవరో మనకు వివరించబడలేదుగాని, ఆ పెండ్లి జరిగిన ప్రదేశం పేరు మాత్రం ప్రస్తావించబడింది. కానా అనగానే ప్రతి క్రైస్తవునికి గుర్తొచ్చేది పెండ్లి, నీళ్ళు ద్రాక్షారసంగా మార్చబడిన అద్భుతం.

ఇలా ఈ కానా వివాహ ఘట్టాన్ని క్రైస్తవ పెళ్ళిళ్ళలో ప్రస్తావిస్తుంటారు. అయితే ఏకంగా పెళ్ళినే కానాలో ఏర్పాటుచేసి సంచలనం సృష్టించారు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు వాస్తవ్యులు అందే సూర్యనారాయణ బాబు (నాని), ఆయన సతీమణి శ్రీమతి వెంకట లక్ష్మి. తమ ఏకైక కుమారుడు జయపాల్ నాయుడు తూర్పుగోదావరి జిల్లా ద్రాక్షారామం పొట్టిపోతుల శ్రీనివాసరావు, మహాలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె సురేఖల వివాహాన్ని ఇశ్రాయేల్‌లోని కానాలో ఏర్పాటు చేసి అందరిచేత ఔరా! అనిపించుకున్నారు. మే 19వ తేది బుధవారం ఉదయం 7 గంటలకు దావీదు గోత్రికులైన "జూడ్స్" చే పరిశుద్ధ వివాహము జరిగింది. మన దేశం నుండి కానాలో చేయబడిన మొట్టమొదటి వివాహంగా ఈ వివాహాన్ని చెప్పకోవచ్చు.

వివాహానంతరం 30వ తేది సాయంత్రం పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ ఎ.సి. హాల్‌లో రిసెప్షన్ జరిగింది. దైవజనులు, రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రముఖులు అనేక మంది ఈ రిసెప్షన్‌కు హాజరై వధూ వరులను దీవించారు. ప్రముఖ సువార్త గాయని శ్రీమతి విజయ సుధాకర్, బ్రదర్ జాషువా చంటి ఈ చారిత్రాత్మక వివాహంలో సువార్త గీతాలు ఆలపించగా అనేకమంది అన్యులు ఆలకించారు. బ్రదర్ సామ్యేల్ మోర్స్ & టీమ్ సుమధుర సంగీతమందించారు.

నూతన వధూవరులను దేవుడు తన మహిమార్థం ఆశీర్వదించి వర్ధిల్లచేయునట్లు ప్రార్థిద్దాం.

# ప్రపంచ దేశాల సమైక్యత సదస్సుకు హాజరైన ఎఐఐసి బిషప్ సెబాస్టియన్

***(మొదటి పేజీ తరువాయి)*** భారత దేశం నుండి ఎఐఐసి డయాసిస్ నుండి తనకు ఆహ్వానం రావడం గొప్ప విషయమని ఈ సమావేశంలో డయాసిస్ నిర్వహించే కార్యక్రమాలు, డయాసిస్ వ్యవస్థాపన జరిగిన విధానం అక్కడ వివరించడం జరిగిందన్నారు. భారత దేశంలో స్వతంత్ర సంఘ కాపరులు ఇంత మంది ఇలా ఐక్యతతో ఉండడం గొప్ప విషయమని పలువురు మిషనరీలు అభినందించినట్లుగా సెబాస్టియన్ చెప్పారు. ఎఐఐసి ద్వారా ఇండియాలో పరిచర్య చేయడానికి చాలా మంది సేవకులు ముందుకు వచ్చినట్లుగా ఆయన తెలిపారు. ఇలాంటి సమావేశం ఇంతవరకు ఇండియాలో జరగ లేదని దేవుని చిత్తమైతే వచ్చే ఏడాది ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, అందరూ ప్రార్థించాలని కోరారు. నేడు ఏ దేశంలోచూచినా ఐక్యత అనే పదం వినిపిస్తుందని, చాలా ప్రాంతాల్లో ఈ ఐక్యత, సమాధానంలేక దేవుని ఉగ్రతకు బలి అయిపోతున్నాయని అలా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు, క్రైస్తవ నాయకుల మద్య ఐక్యత ఉంటే ఏదైనా సాధించుకోవచ్చన్నదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రపంచ దేశాలు సమైక్యంగా ఉండాలన్నదే ఈ సదస్సు ఏర్పాటుకు కారణమని సెబాస్టియన్ అన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధంలో హిరోషిమా నాగసాకి అనే పట్టణాలపై అమెరికా ప్రయోగించిన ఆటంబాంబు ధాటికి అనేక వేల మంది అసువులు బాసారు. అప్పటి దారుణానికి మనస్తాపం చెందిన అమెరికా సెనేట్ వారు ఈ సమావేశానికి తమ ప్రతినిధిని పంపి బహిరంగ క్షమాపణ వేడుకోమని చెప్పారని ఆ విధంగా వచ్చి క్షమించమని సమావేశాన్ని కోరినట్లు తెలిపారు.

## బలమైన శక్తిగా ఎదగనున్న ఎఐఐసి డయాసిస్ :

బిషప్ హ్యారిసెబాస్టియన్ జపాన్ సదస్సుకు వెళ్ళిన సందర్భంగా అక్కడ పలువురు ప్రతినిధులను కలిసి భారత దేశంలోని తమ పరిచర్యను గూర్చి ఇండిపెండెంట్ సేవకులు పడుతున్న కష్టాలను గూర్చి వివరించగా అందరూ స్పందించారని, పలు దేశాలకు చెందిన క్రైస్తవ నాయకులు తమతో కలిసి పనిచేయడానికి ఆసక్తి కనుపరిచారన్నారు. ప్రపంచ దేశాలలోని ఇండిపెండెంట్ సేవకులంతా ఒకటిగా ఏర్పడితే తమ డయాసిస్‌కి, డయాసిస్‌లో పనిచేసే సేవకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సెబాస్టియన్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఇలాంటి అసోసియేషన్‌ను వారివారి దేశాలలో స్థాపించుకునేందుకు చాలా మంది సేవకులు ఉత్సాహం చూపినట్లు ఆయన చెప్పారు. వీలైనంత త్వరలో డయాసిసస్ తరఫున వాక్య పరిచర్య చేసే అవకాశముందన్నారు.

## ఇండిపెండెంట్ పాస్టర్లకు త్వరలో గౌరవ వేతనం :

తమ డయాసిస్ ద్వారా పనిచేస్తున్న స్వతంత్ర కాపరులందరికీ ప్రతి నెల ఎంతో కొంత గౌరవ వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రి రోశయ్యకు మెమోరాండం ఇచ్చామని బిషప్ సెబాస్టియన్ అన్నారు. అలాగే క్రైస్తవులకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబరు 746, 747లను ఎత్తివేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన అన్నారు. దేవాలయాల్లో పురోహితులను ప్రభుత్వం ప్రోత్సహించిన రీతిలో పేద సేవకులైనవారందరినీ ప్రభుత్వం ఆదుకోవలసిన భాద్యత ఉందన్నారు.

## డయాసిస్ ద్వారా రెవరెండ్ అభిషేకం :

గత నెల 25 నుండి 27వ తేది వరకు విజయవాడ సమీపాన యలమర్రులో జరిగిన స్వస్థత మహాసభలకు బిషప్ సెబాస్టియన్ ముఖ్య ప్రసంగికులుగా హాజరై వాక్యోపదేశం చేసి స్వస్థత ప్రార్థనలు చేసారు. రెండవ రోజు 26వ తేదిన కన్వీనర్ సిస్టర్ ఎస్తేర్‌ను ఎఐఐసి డయాసిస్‌లో రెవరెండ్‌గా అభిషేకించినట్లు చెప్పారు. తమ డయాసిస్‌లో మొట్టమొదటి మహిళా రెవరెండ్ సిస్టర్ ఎస్తేర్ అని చెప్పారు. ఈ సభలలో రెవరెండ్ స్తుతిబాబు, జాన్సన్ చౌదరి, ఆదాము దైవ సందేశాలందించారు. భవిష్యత్తులో ఎఐఐసి అభివృద్ధి చెంది ప్రభువు కొరకు బలమైన పరిచర్యలు అందిచే విధంగా అభివృద్ధి చెందాలని మనమంతా ప్రార్థన చేద్దాం.

**మీకు 'క్రైస్తవ సమాజం' ఎలక్ట్రానిక్ ఎడిషన్ కావాలా?**
అయితే వెంటనే మీ ఈ మెయిల్ ఐడి పంపండి. మీరు ప్రపంచంలో ఎక్కడున్నా 'క్రైస్తవ సమాజం' అందుకోండి.
వివరాలకు : samajam@rediffmail.com, csamajam@gmail.com
Cell : 99630 69484,

## ఆశీర్వాదకరంగా జరిగిన సువార్త సభలు

# స్టీవెన్‌సన్ రాకతో సంగీతప్రియుల్లో వెల్లువెత్తిన ఆనందం

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : దేశంలో సంభవించే విపత్కర సంఘటనలకు మానవుని యొక్క పాపమే కారణ


సందేశమిస్తున్న ఎడి శిఖామణి, గానాలాపన చేస్తున్న స్టీవెన్‌సన్, వేదికపై సిస్టర్ విజయకుమారి, ఆనంద్ తదితరులు

మని ప్రముఖ వర్తమానికులు బ్రదర్ ఎడి శిఖామణ అన్నారు. లోకంలో అకస్మాత్తుగా వచ్చిన ఉపద్రవాలకు కేవలం మనమే బాధ్యులమన్నారు. ఏలూరు అమీనా పేటలోని క్రీస్తు ప్రార్థనా మందిరం వారు నిర్వహించిన కూటాలు గత నెల 23 నుండి 25వ తేది వరకు జరిగాయి. ఈ కూటాలలో వాక్యసందేశం ఇవ్వడానికి విచ్చేసిన శిఖామణి మానవుడు దేవుని ఆశీర్వాదాలు పొందలేక పతనమైపోవడానికి గల కారణాలను తనదైన శైలిలో పరిశుద్ధ లేఖనముల నుండి చక్కగా వివరించారు. మొదటిరోజు బ్రదర్ ఏఆర్ పాల్‌సన్ వర్తమానమందించారు. ఆఖరి రోజు రెవ.సజ్జా బర్నబాస్ పాల్గొని దేవునితో మనం ఎలా హత్తుకొని ఉండాలో చక్కగా వివరించారు.

తన అద్భుత సాక్ష్యాన్ని వినిపించడానికి ఈ సభలకు ప్రత్యేకఅతిథిగా విచ్చేసిన సిస్టర్ రిబక్కా తన సాక్ష్యం ద్వారా చాలా మందికి కనువిప్పు కలిగించింది. జంగారెడ్డిగూడెం నుండి విచ్చేసిన ఏఆర్ పీటర్‌సన్ బృందం మంచి సంగీతాన్నందించి విశ్వాసులను సంగీతంలో ఓలలాడించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే ప్రత్యేక గీతాలు ఆలపించడానికి స్టీవెన్‌సన్ రాక సంగీత ప్రియులను అత్యంత ఆనందానికి గురిచేసింది. సుమారు గంటసేపు ఏకబిగిన పాటలు పాడి ప్రభువును మహిమపరచడమే కాక సంగీత ప్రియులను ఆకట్టుకున్నారు. ఈ కూటాల ద్వారా అనేక మంది ప్రభువును తెలుసుకున్నారు. ఈ కూటాలలో బ్రదర్ స్టీవెన్‌సన్‌ను ఘనంగా సత్కరించారు.

స్థానిక సంఘ కాపరి సిస్టర్ విజయ కుమారి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఈ కూటాలను ఏర్పాటు చేసారు. భర్త ఆనంద్ సహకారంతో ఇంత ఘనంగా సభలు ఏర్పాటు చేసిన విజయ కుమారిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో అనేక ఆత్మలను ప్రభువు వైపు నడిపించేలాగున అందరం ప్రార్థనచేద్దాం.

మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చెయ్యాలనుకుంటున్నారా? అయితే వెంటనే సంప్రదించండి
11-6-26/1, గాంధీనగర్-2
నర్సాపురం - 534 275
సెల్ : 9963069484

మరనాత వేదపాఠశాల - విజయవాడ
Member-Asia Theological Association
Estd 1984






COME WITH A VISION - GO WITH A MISSION - సమర్పణతో రండి - సిద్ధపాటుతో వెళ్ళండి

| కోర్సులు | కాలపరిమితి | విద్యార్హతలు | బోధనాభాష |
|---|---|---|---|
| B.Th | 3 సంవత్సరములు | ఇంటర్ పాస్ | తెలుగు |
| D.B.S. | 2 సంవత్సరములు | 10 పాసైన వారికి | తెలుగు |
| C.B.S. | 2 సంవత్సరములు | 10 లోపు వారికి | తెలుగు |

వ్యక్తిగత శ్రద్ధ, సహకారము, సిద్ధాంత మరియు ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయము.
విద్యార్థినీ విద్యార్థులకు, వివాహితులకు ప్రత్యేక వసతి
కంప్యూటర్, సంగీతములో ప్రత్యేక బోధన.
శారీరక మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి సమతూకమైన సమయ విభజన.
శిక్షణానంతరం సేవచేయుటకు సలహా సహకారాలు అందించబడును.

మరనాత వేసవి వేద శిబిరం
ఏప్రిల్ 5 నుండి మే 15 వరకు
సోమ - శుక్ర
ఉ॥ 9 గం॥ - 1గం॥
శిక్షణానంతరం సర్టిఫికెట్ ఇవ్వబడును

అప్లికేషన్ చేరవలసిన ఆఖరుతేది 2010 జూన్ 5

ఏదేని వేదపాఠశాలలో 2సం॥ చదివిన వారికి B.Th.3వ సం॥లో ప్రవేశం కలదు.

డైరెక్టర్, మరనాత వేదపాఠశాల, విజయలక్ష్మి కాలని,
డోర్ నెం. 54-1-7/22, మహానాడు రోడ్, విజయవాడ - 7
ఫోన్ : 0866 - 2540898, 2542439, 98854 11521

# బడా నాయకులు ప్రార్థించి ప్రారంభించినా అంగుళం కూడా కదలని ఆలయ నిర్మాణం


సంఘ విశ్వాసులు. సండేస్కూల్ పిల్లలతో యేసురాజు దంపతులు

హైందవ కుటుంబం నుండి రక్షింపబడి దేవుని పిలుపునకు లోబడి గత ఆరు సంవత్సరాలుగా పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం బియ్యపుతిప్ప అనే సముద్ర తీర ప్రాంతంలో దేవుని సేవ చేస్తూ విగ్రహారాధికులు, మూఢాచారాలు కలిగిన 30 మత్స్యకార కుటుంబాలను రక్షణలోనికి నడిపించుటకు, 40 మంది పిల్లలను సండేస్కూల్ అనుభవంలోనికి నడిపించుటకు దేవాదిదేవుడు సహాయం చేయుచున్నారని సంఘ కాపరి పాస్టర్ ఒడుగు యేసురాజు అన్నారు. ఈ ప్రాంతంలో నివసించేవారందరు కుల వృత్తి అయిన చేపల వేటపై ఆధారపడి జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. అందరూ బహు పేదవారు. ఏరోజుకారోజు కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటారు.

ఒక వ్యక్తి 5 సెంట్ల స్థలాన్ని దేవుని మందిరం నిమిత్తం ఇవ్వగా సుమారు నాలుగేళ్ళ క్రితం ఈ స్థలంలో 'గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్' (జిటిసియం) అధ్యక్షులు అపో॥ గద్దె లివింగ్‌స్టన్ మరియు దివంగత బిషప్ వై. డేవిడ్‌రాజు వంటి పెద్ద పెద్ద నాయకులు దర్శించి ప్రార్థనాపూర్వకంగా శంఖుస్థాపన చేసారు. అయితే ఇంత వరకు ఈ స్థలంలో మందిర నిర్మాణ పనులు ప్రారంభానికి కూడా నోచుకోకపోవడం పేదలైన సంఘ విశ్వాసులను తీవ్రంగా కృంగదీస్తోంది. ఎల్లప్పుడూ తుఫానులు, వరదలతో అల్లకల్లోలమయ్యే ఈ సముద్ర తీరప్రాంతంలో పక్కా చర్చి భవనంలో ప్రశాంతంగా దేవుని కార్యక్రమాలు ఎప్పుడు జరుగుతాయా అని ఇక్కడి విశ్వాసులు ఎంతో ఆశతో, నిరీక్షణతో ఎదురుచూస్తున్నారు. ఎంతసేపూ నగరాల్లో, పట్టణాల్లో లక్షలాది రూపాయిలు వెచ్చించి ఎన్నో భారీ కార్యక్రమాలు తలపెట్టే మహా నాయకులు ఇలాంటి మారుమూల పేదలను కూడా పట్టించుకోవాలని క్రైస్తవ సమాజం కోరుకుంటోంది. ప్రార్థిస్తోంది.

**సంఘ నిర్మాణానికి ఆర్థిక, వస్తురూపంలో సహాయమందించదలిస్తే : పాస్టర్ ఒడుగు యేసురాజు, సెల్ : 9908865380**

# వ్యాసరచన పోటీల్లో విజేతగా నిలిచిన మేఘన

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి' (ఎపిపిసిబి) పర్యావరణపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతగా నిలిచి బహుమతులు సాధించింది కుమారి మేఘన. ఈ సందర్భంగా మేఘనను పలువురు అభినందించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ పోటీల్లో భాగంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారు బాలబాలికలకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక బాలయోగి సైన్స్ పార్కులో నిర్వహించిన ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో 'అనేక ప్రాణులు-ఒకే భూమి-ఒకే భవిష్యత్' అనే ఈ అంశంలో మేఘన ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ రవీంద్రబాబు చేతులమీదుగా మేఘన బహుమతి అందుకుంది. అధికంగా ప్లాస్టిక్ వినియోగించడంవల్ల సంభవించే అనర్థాలను ఈ సభలో అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు. భవిష్యత్తులో మేఘన మరిన్ని బహుమతులు సొంతం చేసుకొనులాగున పాఠకులెల్లరు ప్రార్థించ మనవి.



ఇఇ రవీంద్రబాబు చేతులమీదుగా బహుమతి అందుకుంటున్న మేఘన

# కళ్యాణ వేదిక

*Marriage is honourable in all* Heb. 13:4

## వధువు కావలెను

**వరుని వివరములకు : (9705522995, 9014124995)**
వయస్సు : 32
ఎత్తు : 5'.8"
రంగు : ఎరుపు
విద్య : MBA
ఉద్యోగం : Own Business (Printing Press)
కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్)

**వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు :**
వయస్సు : 25+
ఎత్తు : 5'.4"+
రంగు : ఎరుపు
విద్య : ఎదేని డిగ్రీ
ఉద్యోగం : పట్టింపు లేదు
కులము : పట్టింపు లేదు

**వరుని వివరములకు : (9705522995, 9014124995)**
వయస్సు : 35
ఎత్తు : 5'.7"
రంగు : ఎరుపు
విద్య : LOMM
ఉద్యోగం : V. VIP Photographer & Journalist
కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్)

**వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు :**
వయస్సు : 26+
ఎత్తు : 5'.0"+
రంగు : --
విద్య : ఎదేని డిగ్రీ
ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం
కులము : పట్టింపు లేదు

**వరుని వివరములకు : (9849399430, 08819-247614)**
వయస్సు : 30
ఎత్తు : 5'.5"
రంగు : చామన చాయ
విద్య : Diploma in Engineering
ఉద్యోగం : స్వంత వ్యాపారం, వ్యవసాయం(ఉద్యోగం అవసరం లేదు)
కులము : మాదిగ(క్రిస్టియన్)

**వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు :**
వయస్సు : 24+
ఎత్తు : 5'.0"+
రంగు : ఎరుపు
విద్య : ఎదేని డిగ్రీ
ఉద్యోగం : --
కులము : మాదిగ(క్రిస్టియన్)

## వరుడు కావలెను

**వధువు వివరములకు : (9866734250, 9491718283)**
వయస్సు : 29
ఎత్తు : 5'.3"
రంగు : చామన చాయ
విద్య : B.Sc., Diploma in Computers
ఉద్యోగం : ప్రైవేటు స్కూల్ టీచర్
కులము : మాదిగ (క్రిస్టియన్)

**వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు :**
వయస్సు : 30+
ఎత్తు : 5'.4+
రంగు : --
విద్య : ఏదైనా డిగ్రీ/థియోలాజికల్ స్టడీ
ఉద్యోగం : దైవసేవకులు/సేవ పట్ల ఆసక్తి గలవారు
కులము : మాదిగ (క్రిస్టియన్)

తెలుగులో అనుదిన బైబిల్ ధ్యానాల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

● 'క్రైస్తవ సమాజం' తో ముఖాముఖి

# ఆచార్య ఆరార్కే అంతరంగం

## నాటి అపోస్తలులు పడివున్నవారిని లేవనెత్తారు
## నేటి అపోస్తలులు నిలిచివున్నవారిని పడగొడుతున్నారు



**పలు అంశాలపై ఆయన వ్యక్తిగత అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని పాఠకుల కందించే ప్రయత్నమే 'ఆచార్య ఆరార్కే అంతరంగం' శీర్షిక.**

**మమ్మును ప్రేమించి మాకు అమూల్యమైన వారి సమయాన్ని రెండున్నర గంటలకు పైగా వెచ్చించి ఓపికతో అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానమిచ్చిన మా ప్రియ ఆత్మీయ తండ్రి ఆచార్య ఆరార్కేగార్కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.**

*డి. ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'*

*(గత సంచిక తరువాయి)*

***క్రై.స : ఆరార్కే నాయనగారూ మీరు ఏ వయస్సులో ప్రభువును అంగీకరించారు? మీ సేవా ప్రవేశం ఎప్పుడు, ఎలా జరిగింది?***

**ఆరార్కే :** నా ముప్పయవ సంవత్సరంలో క్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. తొలుత 'మెన్ ఎట్ బ్రదరన్' (ఎం.బి) సంఘంలో తెలుగు భాష ఉపాధ్యాయునిగా సేవా జీవితం ప్రారంభించి తెలంగాణ ప్రాంతంలో పరిచర్య చేసేవాడిని. అనంతరం ఆంధ్ర ప్రాంతంలో సేవ విస్తరింప చేయాలని 1964 లో యం.బిలో బోర్డ్ ఆఫ్ చైర్మన్‌గా ఉండి బలమైన సేవ చేసాను.

***క్రై.స : ఇంకెక్కడెక్కడ పనిచేసిన అనుభవం ఉంది?***

**ఆరార్కే :** శంషాబాద్‌లోని బైబిల్ కళాశాలలో ఉపాధ్యాయునిగా, కాపరిగా కూడా పనిచేశాను. కొంత మంది స్వార్థ రాజకీయాల వల్ల ఎం.బి సంఘం నుండి బయటికి వచ్చేసి స్వతంత్రంగా సేవ చేయడం ప్రారంభించాను.

***క్రై.స : స్వతంత్రంగా అంటే...ఏదైనా సంస్థను స్థాపించారా? లేక వేరే డినామినేషన్ తరఫున పనిచేసారా?***

**ఆరార్కే :** నో...నో...నో... నన్ను ఏ శాఖవారు వచ్చి మాతో కలసి సేవ చెయ్యమనలేదు. అలా అని నేను ఎలాంటి సంస్థను ప్రారంభించ లేదు. అయితే ఇక్కడ ఒక్కటి చెప్పాలి, నేటి వరకు శాఖాపరమైన ఇబ్బందులు లేకుండా అన్ని డినామినేషన్ల వారి వద్ద నేను వాక్యం చెప్పాను. క్యాథలిక్ వారు సహితం నన్నూ నా పరిచర్యను ప్రేమించి పలుమార్లు వారి వారి సంఘాలకు ఆహ్వానించడం జరిగింది.

***క్రై.స : అప్పటి దినాలలో సేవకు, నేటి దినాలలో సేవకు తేడా ఏదైనా గమనించారా?***

**ఆరార్కే :** అందరూ క్రీస్తు కోసం. క్రీస్తు అందరి కోసం అనే నానుడితో సేవలో సాగిపోతున్న నేను గమనించింది...నేటి సంఘాల్లో రాజకీయాలు ప్రవేశించాయి. స్వార్థం బాగా పెరిగింది. కులతత్త్వం, రాజకీయాలకు అడ్రస్‌గా నేటి సంఘాలున్నాయి.

***క్రై.స : మీ రేడియో పరిచర్య గురించి చెప్పండి.***

**ఆరార్కే :** రేడియోలో మొట్టమొదట చేరిన దినాల్లో చాలా కష్టపడ్డాను. సేవను విస్తరింప చేసాను. క్రైస్తవ్యం అంటే మతం కాదు అని బోధిస్తూ మతాలన్నీ మృతాలు అయ్యాయని చెప్పి ప్రజలను చైతన్యపరిచాను. యౌవనస్తులు ఎక్కువగా రేడియో ప్రసంగాల ద్వారా ఆకర్షితులయ్యేవారు.

***క్రై. స : మీకెందుకింత తపన? అందరి సేవకుల మాదిరిగానే ఉండొచ్చుగదా.***

**ఆరార్కే :** లేదు. 'నా తండ్రి ఇంటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించుచున్నది' అన్న వాక్యం నాకు నరనరాన జీర్ణించుకుపోయింది. యేసు క్రీస్తు మతకర్త కాదు. ప్రొటస్టెంట్లు సిద్ధాంతాలను పుట్టించారు. అందరి మార్గం ఒక్కటే అయినప్పుడు ఇన్ని సిద్ధాంతాలు అవసరమా? ఇవన్నీ ఆలోచించి క్రైస్తవ్యం మతం కాదని లోకానికి చాటిచెప్పాలి. అదే చెప్పాను. ఎప్పటికీ అదే చెపుతాను.

***క్రై.స : మీరు వాస్తవంగా నిష్ఠాగరిష్టమైన బ్రాహ్మణ కుటుంబం నుండి వచ్చినవారు. పూర్తి శాఖాహారులై ఉంటారు. అలాంటిది నేటి దినాలలో చాలా మట్టుకు క్రైస్తవులందరూ మాంసాహారులు, సేవాపరంగా అనేక ప్రాంతాలు తిరిగి వారితో కలసి భోజనం చేయాల్సిన సందర్భాలలో ఏదైనా ఇబ్బందికి గురయ్యారా?***

**ఆరార్కే :** చిరునవ్వు నవ్వి, నేను నేటికీ వెజిటేరియన్నే. అయితే ఎన్వీ తినేవారిని నేనేమీ ఇబ్బంది పెట్టను. అయితే సిద్ధాంత రీత్యా సెవెంత్ డే డినామినేషన్ వారు పూర్తి శాఖాహారులు. కోడి గ్రుడ్డు సహితం ముట్టుకోరు. అంటే క్రైస్తవులందరూ మాంసాహారులే అనే మాట తప్పు. అమెరికా లాంటి దేశాలలో శాఖాహారాన్నే ప్రోత్సహిస్తున్నారు. ఎన్వీ తగ్గించమని ప్రచారం చేస్తున్నారు.

***క్రై. స : దేశంలో వివిధ కులాలు, వర్గాలవారు క్రైస్తవులుగా మారుతున్నారు. మంచి విషయమే కాని వాళ్ళ వాళ్ళ వ్యక్తిగత విషయాలు, అంటే వివాహం, ఉద్యోగాలు వచ్చిన సందర్భాల్లో వారి కులానికి మాత్రమే మొదటి స్థానం ఇస్తూ క్రైస్తవేతరులను ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటప్పుడు వారిలో మార్పు ఏది? దీనిపై మీ స్పందన ఏమిటి?***

**ఆరార్కే :** ఇప్పుడు ఎక్కడ చూచినా రెండు, మూడు, బెన్నీ, బాటా ఇలాంటి షాట్‌కట్ పదాలుపయోగించి కులాలు తెలుసుకుంటున్నారు. నేటి దినాల్లో సోషియాలజీ సమస్య ఉంది. నా దృష్టిలో కులం పేరు ఎత్తినవాడు కుక్కతో సమానం. ఒకసారి భక్తసింగ్ ఇంటర్ కేస్ట్ మేరేజ్ చేస్తే అది విఫలమైంది, మతరహితమైన, కుల రహితమైన ఆధ్యాత్మిక సమాజాన్ని నేటి క్రైస్తవులు స్థాపించాలి. సోరియాసిస్ (ఒక రకమైన దురదగొండు వ్యాధి)ను ప్రోత్సహించకూడదు.

***క్రై. స : అయ్యా తండ్రిగారూ, ఇది మీ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రశ్న. మీ సతీమణి, మా ఆత్మీయ తల్లిగారు దైవ సన్నిధికి చేరుకున్నారు. ఆమెను ప్రభువు కొనిపోయిన తరువాత మీ జీవితంలో అమ్మగారు లేని లోటు కనిపిస్తుందా? ఆమె లేకుండడం వల్ల ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు?***

**ఆరార్కే :** కొంచెం సేపు ఆగి...గద్గధ స్వరంతో యాభై ఏడేళ్ళ వైవాహిక జీవితం మాది. ఈ వయస్సులో ఒంటరితనం చాలా కష్టం అనిపిస్తుంది. అయితే సేవలో తిరుగుతూ మర్చిపోవాలని ప్రయత్నిస్తున్నాను. ఇప్పుడు ఇంటికి కూడా వెళ్ళాలని అనిపించడం లేదు. పిల్లలంతా కులాంతర వివాహాలు (ఇంటర్ కేస్ట్ మేరేజెస్) చేసుకున్నారు. అబ్బాయి పృధ్వీరాజ్‌కు మాత్రం క్రైస్తవ వివాహం జరిగింది. ఇలాంటి ప్రశ్నకు జవాబు మాటల్లో చెప్పాలంటే చాలా కష్టం.

***క్రై. స : ప్రభువులోకి రావడం వల్ల మీ స్వంత వారి నుండి ఎదురైన సమస్యలు చెప్పండి.***

**ఆరార్కే :** గుంటూరులో మా మావగారికి మందుల షాపు ఉండేది. ప్రభువును నమ్ముకున్న కొత్తలో వారికి దూరంగా ఉన్నాను. మా బావమర్ధి చైనా అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు. అప్పట్నుంచి మరలా వారికి దగ్గరయ్యాను. కొంత మంది సేవకులే కులాన్ని ప్రోత్సహిస్తున్నారు. చౌదరి ఉన్నారు అంటే వారిలోనే ప్రభువును నమ్ముకున్నవారిని వెతుక్కుంటున్నారు. అంటే కులానాకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప ప్రభువుకు కాదు. ఇప్పుడు ఈ విధానం దెబ్బ కొట్టింది. పిల్లలు తల్లిదండ్రులకు ఎదురు చెపుతున్నారు. వాళ్ళే తల్లిదండ్రులకు షరతులు విధిస్తున్నారు.

***క్రై. స : క్రైస్తవ సంస్థలు, సంఘాలు, నేడు అనుసరిస్తున్న సేవా విధానం వల్ల ప్రజలు ఎంత వరకు సువార్తను నమ్మే పరస్థితి ఉంది? ఈ విధానంలో ఏమైనా మార్పులు అవసరమా?***

**ఆరార్కే :** మనవాళ్ళంతా సిలువను ముక్కలు చేసారు. ఒక్కొక్కరు ఒక్కొక్క ముక్కను పట్టుకొని, పోస్ట్‌మార్టం చేసి ఒక్కొక్కరు ఒక్కో అవయవం పట్టుకెళ్ళి వాళ్ళ ఇష్టానుసారమైన బోధలు చేస్తున్నారు. ప్రవచనం ప్రకారం క్రైస్తవ శాఖలన్నిటిలోనూ సమస్యలు వస్తాయి. నెగిటివ్ బోధలు చేస్తూ విశ్వాసులను వక్రమార్గాన నడిపిస్తున్నారు. ఈ విధానంలో సంస్కరణలు తప్పక అవసరం. మనం ప్రభువు మాట వినకపోతే ఆయన ఇతరులతో కొట్టిస్తాడు. దేవుని ప్రతినిధిగా నా వ్యక్తిగత జీవితాన్ని తొలుత ప్రక్షాళన చేసుకోవాలి. అప్పుడే ప్రజలు మనకు దగ్గరవుతారు. సేవ అనేది భుక్తి కోసం కాకుండా సమర్పణ కలిగిన మనస్సుతో సంపూర్ణ సువార్త పరిచర్య చెయ్యాలి. అబద్ధ బోధలు చేయకూడదు. సేవ నేడు ఒక షో అయిపోయింది. బైబిలు మాటలు నాలుగు వంటబట్టించుకుని సేవకునిగా చలామణి అయిపోతున్నారు. ఈ విధానంలో చాలా మార్పులు అనివార్యం.

***క్రై. స : నేడు ఎక్కడ బడితే అక్కడ ఇబ్బడిముబ్బడిగా స్వస్థత కూటాలు, స్వస్థత శిబిరాలు అని ఏడువారాలనీ, 21 వారాలనీ రకరకాలుగా ప్రజలను ఆకర్షిస్తున్నారు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి, ఇలాంటి వారికి మీరిచ్చే సలహా గాని, సందేశం గాని ఏమైనా ఉందా?***

**ఆరార్కే :** ఇలాంటి వాటిపై నేనేమీ విమర్శ చేయను గాని, నేటి దినాల్లో విశ్వాసులకు మానసిక, ఆధ్యాత్మిక స్వస్థత వలన ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. యేసు ఎక్కడ ఉంటే అక్కడ ఆరోగ్యం ఉంటుంది. (మీరు వ్రాయను అంటే) ఆనాటి అపోస్తలులు పడిపోయినవారిని లేవనెత్తితే ఈనాటి కొందరు అపోస్తలులు నిలబడినవారిని పడదోచేస్తున్నారు. స్వస్థత పేరుతో ఈ విధానం చాలా పొరపాటు. స్వస్థత లేదని నేను చెప్పను. కాని వాక్యానుసారంగా జరిగితే అందరికీ బాగుంటుంది.


పత్రిక మీకు ఆశీర్వాదకరంగా ఉంటే మీ తోటివారికి పరిచయం చెయ్యండి.
సం॥ చందా కేవలం రూ.150/- మాత్రమే
పత్రికాఫీసు అడ్రస్ :
'క్రైస్తవ సమాజం'
11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275,
ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484



స్వదేశాగమన శుభాకాంక్షలు
గౌరవనీయులు, దైవజనులు, విలియమ్స్ విద్యా సంస్థల చైర్మన్
రెవ. డా॥ యం. యస్. విలియమ్స్ గారు
జపాన్, టోక్యో, చైనా, హాంకాంగ్, కొరియా దేశాలలో విజయవంతంగా పర్యటించి
క్షేమంగా స్వదేశానికి విచ్చేసిన శుభ తరుణంలో వారికి ఇవే మా హృదయపూర్వక స్వాగతాభినందనలు
విలియమ్స్ విద్యా సంస్థలు,
ప్రిన్సిపల్ మరియు సిబ్బంది
విలియమ్స్ బి.యిడి. కళాశాల
క్రిస్టియన్ ఔట్‌రీచ్ చర్చ్
విలియమ్స్ ఔట్‌రీచ్ మినిస్ట్రీ,
విలియమ్స్ మినిస్ట్రీస్ దైవ సేవకులు,
రాయుడుపాలెం, కాకినాడ, తూ॥గో॥జిల్లా. ఫోన్ : 0884-2306930, 9000834014




చార్లెస్ స్పర్జన్ అనుదిన వాక్య ధ్యానాలు, విడియో డౌన్‌లోడ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# అంధ విద్యార్ధులకు ఉత్తమ సేవలందిస్తున్న 'గుడ్‌న్యూస్ సర్వీస్ ఫర్ ది బ్లైండ్' సంస్థ

జాన్ జి.టి. రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**కాకినాడ :** అంధులైన బాలబాలికలకు విద్య, వైద్యం, భోజనం మరియు దుస్తులు ఉచితంగా గత తొమ్మిది సంవత్సరాలుగా అందిస్తోంది 'గుడ్ న్యూస్ సర్వీస్ ఫర్ ది బ్లైండ్' (జిఎన్ఎస్‌బి) సంస్థ. ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కె.వి.రావు (ఎం.ఎ., బి.యిడి., డిటిబి) అంధుడైయుండి కూడా ఇన్ని సంవత్సరాలుగా ఈ సంస్థను నడిపిస్తున్నారు. కె.వి.రావుకు పది సంవత్సరాల వయస్సులో రెండు కళ్ళూ పోయాయి. స్వగ్రామం కృష్ణా జిల్లా పామర్రు. గుంటూరు జిల్లా నర్సారావుపేటలోని లూథరన్ అంధ బాలబాలికల పాఠశాలలో 1972లో ప్రాధమిక విద్య, 1977లో మెట్రిక్యులేషన్, 1979లో ఇంటర్మీడియట్, 1982లో డిగ్రీ, 1982-83 బ్లైండ్ డిప్లొమా కోర్సు, 1987లో ఎం.ఏ., 1989లో బి.యిడి పూర్తి చేశారు.

1985లో నూర్జహాన్(అంధురాలు)ని ఆదర్శ వివాహం చేసుకున్నారు. వీరిద్దరికీ ప్రభుత్వ ఉద్యోగం రాగా విశాఖపట్నంలో స్థిరపడ్డారు. వీరికి ఒక కుమారుడు.

కె.వి.రావుకు 1994లో గండె నొప్పి రాగా ఆసుపత్రిలో చేరారు. గుండె నొప్పి తీవ్రంగా రావడంతో 3 రోజులు కోమాలో ఉన్నారు. చనిపోయారనుకొన్న వారిని దేవుడు సజీవంగా లేపడంతో ప్రభువు కొరకు ఏమైనా చెయ్యాలనే ఆశ మొదలయ్యింది. వీరిలా అంధత్వంలో ఉన్నవారికి ప్రభువు ప్రేమను పంచుతూ వారికి సహాయం చెయ్యాలని ప్రేరేపించబడి జిఎన్ఎస్‌బి ని స్వంత ఖర్చుతో 2001 సంవత్సరంలో కాకినాడ ట్రజరీ కాలనీలో ఆరుగురితో ప్రారంభించారు. వీరి సేవలు గుర్తించిన కొందరు వీరికి స్వంత నివాసం ఉంటే మంచిదని కాకినాడ అచ్చంపేట జంక్షన్. కోర్టురోడ్డులోని రేపాక గార్డెన్స్‌లో ఐదు వందల చదరపు గజాలు స్థలాన్ని అప్పటి తిమ్మాపురం సర్పంచ్ బివివి సత్యన్నారాయణ దానం చేశారు. ఇంకా పెరిగిన బాలబాలికలను చూచి వీరికి ఒక స్వంత భవనాన్ని నిర్మించాలనుకున్న దాతలు మూడు అంతస్తుల భవనాన్ని 70 లక్షల ఖర్చుతో పివిఆర్కే ప్రసాద్, ఎం. మురళీధర్ నిర్మించారు. దీనికి కేంద్ర మంత్రి ఎం.ఎం.పళ్ళంరాజు శంఖుస్థాపన చేయగా, కార్యక్రమానికి హాజరైన ఐఏఎస్ అధికారి యం. సుబ్రహ్మణ్యం రెండు లక్షల రూపాయిలు మంజూరు చేసారు. అంతేకాక వారి స్వంత డబ్బును లక్ష రూపాయిలు విరాళంగా ఇచ్చారని రావు తెలిపారు.



కె.వి.రావు
వ్యవస్థాపక అధ్యక్షులు



సంస్థ అధునాతన స్వంత భవనం




భోజన సమయంలో..



అంధ బాలబాలికలతో రావు దంపతులు

జిఎన్ఎస్‌బి డైరెక్టర్ కె.వి.రావు 'క్రైస్తవ సమాజం' ప్రతినిధితో మాట్లాడుతూ ఎంతమంది అంధులనైనా చేర్చుకోడానికి సిద్ధంగా ఉన్నామని, దేవుని ప్రేరేపణతో ముందుకొచ్చిన దాతల సహాయంతో జిఎన్ఎస్‌బి నడుస్తుందని, దాతలు ఎవరైనా వారు స్వయంగా వచ్చి చూసి సహాయాన్ని అందించాలని వారు అర్ధించారు. ప్రస్తుతం ఈ సంస్థలో 50మంది అంధులు ఉన్నారని, మొదటి బ్యాచ్‌లో ముగ్గురికి ప్రథమ స్థానం వచ్చిందని, రెండవ బ్యాచ్‌లో ఇద్దరికి ప్రథమ స్థానం, ఇద్దరికి ద్వితీయ స్థానం వచ్చిందన్నారు. ఇటీవల నాలుగు కంప్యూటర్‌లు విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామన్నారు.





శంభునిపేట క్రీస్తు లూథరన్ విబిఎస్‌లో మాట్లాడుతున్న బిషప్ పరదేశిబాబు

పపెట్ షో ప్రదర్శిస్తున్న రామారావు

# పాలకొల్లు మండలం విబిఎస్‌లలో పరవశించిన చిన్నారులు

పాఠశాలలకు శెలవులొచ్చాయంటే పిల్లల్లో ఆనందం, సంతోషం. వేసవి శెలవులు ఆహ్లాదంగా గడపాలనుకుంటారు సహజంగా. పిల్లలకు అలాంటి వాతావరణంతో బాటు దేవునివాక్యాన్ని పాటలు, కథలు, బొమ్మలకు రంగులు వేయడం తదితర ఆకర్షణీయ కోణాల్లో కొన్ని రోజులు అందించి బాల్య దశలోనే దేవుని భయభక్తులు వారిలో పెంచిపోషించే విధంగా చిన్నపిల్లల కొరకు ప్రత్యేకంగా రూపొందించబడిన కార్యక్రమమే 'వేసవి విరామ బైబిలు పాఠశాల' (విబిఎస్).

నగరాలు, పట్టణాలు, పల్లెల్లో ఈ విబిఎస్ ప్రతీ ఏటా జరుగుతోంది. కాని ప్రతి సంఘం విధిగా ఈ విబిఎస్ నిర్వహించడం, పాల్గొనడం,కనీసం ప్రోత్సహించడం



కార్నర్ స్టోన్ స్కూల్ విబిఎస్ తరగతిలో చిన్నారులు

కొరవడిందనే చెప్పాలి. చిన్న బిడ్డలను దేవుని మార్గాలలో పెంచడానికి ఉపకరించే ఇట్టి విలువైన కార్యక్రమాలను అశ్రద్ధ చేస్తే రాబోయే దినాల్లో దీని పర్యవసాన్ని చూచి ఎంతో బాధపడాల్సి వస్తుందన్న వాస్తవాన్ని సంఘాలు, క్రైస్తవ తల్లిదండ్రులు మరువకూడదు. అందుకే ప్రతి సంఘంలో సండేస్కూల్ మరియు ఈ విధమైన కార్యక్రమాలు అమలయ్యేలా చూడాలి లేదా చేసేవారిని సంఘాలకు, డినామినేషన్లకు అతీతంగా ప్రోత్సహించాలి.



కిరీటాలు ధరించి వీధులలో క్రీస్తుకు సాక్షులుగా వెళుతున్న శంభునిపేట విబిఎస్ చిన్నారులు

ప॥గో॥జిల్లా పాలకొల్లు మండలంలో ఈ ఏడాది విబిఎస్ కార్యక్రమాలు అనేక చోట్ల ఎంతో ఆశీర్వాదక రంగా జరిగాయి.

చందపర్రు పేరిష్‌లోని మూడు సంఘాలలో బాలబాలికలకు విబిఎస్ తరగతులు నిర్వహించామని పేరిష్ పాస్టర్ రెవ. వి.సామ్యేల్ రాజు తెలిపారు. 'మా మంచి భూమి' అనే అంశంతో 'సేవా భారత్' సంస్థ సిద్ధపరచిన పాఠ్యాంశాలను పిల్లలకు బోధించినట్లు ఆయన తెలిపారు.

ఆగర్రు లూథరన్‌చర్చిలో బ్రదర్ పి.వీరాస్వామి శ్రీమతి పిఎన్‌వి కుమారి దంపతులు, చందపర్రు లూథరన్ చర్చిలో పేరిష్ డెలిగేట్ బ్రదర్ బి.విజయానందం, చిట్టివాని గరువు లూథరన్ చర్చిలో బ్రదర్ పి.కెనడి ఆధ్వర్యంలో దేవుని నామ మహిమార్థమై జరిగాయని ఆయన తెలిపారు.

కార్నర్ స్టోన్ స్కూల్ లో ఏప్రిల్ 19 నుండి 24 వరకు స్కూల్ పిల్లలకు విబిఎస్ స్థానిక కార్నర్‌స్టోన్ వొకేషనల్ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్ బ్రదర్ పి.రవినిశ్చల్ ఆధ్వర్యంలో దేవుని మహిమార్థమై జరిగింది. సుమారు 120 మంది బాలబాలికలు తరగతులలో పాల్గొన్నారు. ఈ విబిఎస్ ముగింపు కార్యక్రమానికి 'కార్నర్‌స్టోన్' విద్యా సంస్థల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ్రీమతి దెబోరా మోజస్ అధ్యక్షత వహించారు. ఫౌండర్ రెవ. కె.మోజస్ స్కూల్ పిల్లల నుద్దేశించి మాట్లాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో రెవ.బి.పేతురు, కార్నర్‌స్టోన్ జూనియర్ కాలేజి (నర్సాపురం) ప్రిన్సిపల్ డా॥ జి.రాజబాబు, బ్రదర్ కె.జోసెఫ్ స్టీఫెన్, బ్రదర్, పి.వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకొల్లు శంభునిపేట క్రీస్తు లూథరన్ చర్చిలో మే 20 నుండి 29 వరకు విబిఎస్ జరిగింది. పేరిష్ పాస్టర్ రెవ. ఆండ్రూ గ్రేస్‌రాజు ఆధ్వర్యంలో సండే స్కూల్ సూపరింటెండెంట్ శ్రీమతి కె. నిర్మల కుమారి, డైరెక్టర్ కుమారి డొల్లా ప్రతిభ విబిఎస్‌ను సమర్థవంతంగా నడిపించారు. సుమారు 200 మంది పిల్లలు



కార్నర్‌స్టోన్ విబిఎస్ తరగతి నిర్వహిస్తున్న దెబోరా మోజెస్

తరగతులకు హాజరయ్యారు.

మే 29న ముగింపు కార్యక్రమంలో సినడ్ అధ్యక్షులు బిషప్ కెఎఫ్ పరదేశిబా0బు ముఖ్యఅతిధిగా పాల్గొని దైవ సందేశం అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఆర్ కె. సూర్యరావు, డెలిగేట్ ఎన్‌డివి ప్రసాద్‌బాబు, కోన సామ్యూల్, పిసిసి, ఎల్‌సిసి సభ్యులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

కార్నర్ స్టోన్ విబిఎస్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రవి నిశ్చల్, రెవ. పేతురు, మోజెస్ తదితరులు



విబిఎస్ ఉపాధ్యాయుల శిక్షణ తరగతిలో మాట్లాడుతున్న పాస్టర్ మోజెస్



# క్రీస్తు సువార్త సభలు - యలమంచిలి

యలమంచిలి(ప॥గో॥జిల్లా) : మండల కేంద్రంలో మే 2,3,4 తేదీలలో క్రీస్తు సువార్త సభలు దేవుని మహిమార్థమై జరిగాయి. క్రీస్తు సంఘంలో పాస్టర్ బి.విలియం షాండర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలలో బ్రదర్ రాపాక రత్నరాజు (డైరెక్టర్, ఎలీమ్ విద్యా నికేతన్) ముఖ్య ప్రసంగికులుగా పాల్గొన్నారు. 'ఈయన ఎవరు?' అనే అంశాన్ని ప్రధానంగా చేసుకొని యేసు క్రీస్తు ప్రభువును గూర్చి సవివ రంగా తెలియజేసారు.

**యూత్ రిట్రీట్ :** స్థానిక చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో 4వ తేది ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన యూత్‌రిట్రీట్‌లో బ్రదర్ పి. జాకబ్‌రాజు, పాస్టర్ సుధాకర్(ఏలూరు) వాక్యోపదేశకులుగా పాల్గొన్నారు. ఇంకా ఈ రిట్రీట్‌లో బ్రదర్ ఎస్. సామ్యేల్ (బియిడి లెక్చరర్, అమలాపురం), బ్రదర్. వియస్ పీటర్‌సన్ పాల్గొన్నారని పాస్టర్ విలియం తెలిపారు.

# పరిశుద్ధ గ్రంథంలోని ఆణిముత్యాలు

## నిజమైన విశ్రాంతి

అంతరంగంలో ఆధ్యాత్మికతను కోల్పోయి
భౌతికంగా భక్తునిగా కనిపించినా
ఆత్మ పరమాత్మను చేరలేదు
ఆత్మ పరమాత్మను చేరినపుడే
నరునికి నిజమైన శాంతి, విశ్రాంతి
యేసు.... నేను మీకు విశ్రాంతిని కలుగజేతురు మత్తయి 11:28

## ఆరాధ్య దైవం మన యేసు క్రీస్తు ప్రభువు

అన్ని వేళలా అన్నీ ఉన్నవని ఎన్ని ఆలోచించినా
మనిషి మనోనేత్రాలకు కానరాదాయె ఆత్మీయ కరువు
యీ లోక ఆధిక్యతలన్నీ నిన్ను అందలం ఎక్కించగలవేమో కాని
అసలైన ఆధ్యాత్మికతను అందివ్వలేవు
మనోనేత్రాలకు చీకటి ముసుగును (II కొరింథీ. 4:4)
తొలగించి ఆధ్యాత్మికతను కలిగించువాడు
యీ ప్రపంచమున ఏ ప్రపంచముననైన ఒక్కడే దేవుడు
ఆయనే ఆరాధ్య దైవమైన మన యేసు క్రీస్తు ప్రభువు


## వాక్యము -శక్తి

వాక్కు వలన కలిగె సర్వ సృష్టి - ఆదికాండము 1:3
వాక్కువలన కలిగె పంచభూతములు -II పేతురు 3:5
వాక్కువలన కలిగె మన మనుగడ -యెషయా 42:5
వాక్కువలన కలిగె సకల విజయాలు-మత్తయి 28 : 28
వాక్కులో ఉన్న శక్తిని గమనించు- I కొరింథీ 1:24
ఆ వాక్కు...వాక్యమైయున్న -యోహాను 1:1
యేసు క్రీస్తు ప్రభువని గ్రహించు -I యోహాను 1:1
ఆ వాక్కు అనుగ్రహించు ప్రసన్నతలో
సాగిపో సోహోదరా... ఆమేన్...

బ్రదర్ **యార్లగడ్డ పాలు**
సెక్రటరీ యుసిపిఎ, ఉండ్రాజవరం

చిన్న పిల్లల యానిమేటెడ్ బైబిల్ వీడియో కథల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# ఐక్యతకు కొత్త భాష్యం చెప్పిన 'ప్రపంచ ప్రార్థనా దినం'



అధిక సంఖ్యలో పాల్గొన్న అన్ని డినామినేషన్ల నాయకులు, దైవజనులు, రెవరెండ్లు, పాస్టర్లు, సువార్తికులు, విశ్వాసులు

## ఏలూరు 'ప్రపంచ ప్రార్థనా దినోత్సవం'లో పొంగి పొరలిన ఐక్యత

### శాఖా బేధం లేకుండా అధిక సంఖ్యలో పాల్గొన్న దైవసేవకులు

### ఫలించిన బిషప్ గోవాడ కృషి

ప్రపంచ దేశాల క్షేమం కోసం అందరూ ఐక్యతతో ప్రార్థించాల్సి అవసరం ఎంతో ఉందని, క్రైస్తవులకు బలమైన ఆయుధం ప్రార్థనేనన్న సత్యం అందరూ గమనించాలని, ఏలూరులో నిర్వ హించిన 'ప్రపంచ ప్రార్థనా దినం'(పరిశుద్ధాత్మ పండుగ) నాడు అన్ని డినామినేషన్లకు చెందిన బిషప్పులు ముక్తకంఠంతో చెప్పారు. ప్రార్థనకు ఉన్న శక్తి ఎలాంటిదో బైబిల్‌లో అనేక సంఘటలు రుజువు చేస్తున్నాయన్నారు. 2010 మే 23 తేదిన ఏలూరులోని అమలోద్భవి ఆర్సీయం చర్చి ఆవరణలో ఏర్పాటుచేసిన 'ప్రపంచ ప్రార్థనా దినం' అత్యంత ఆశీర్వాదకరంగా జరిగింది. గత ఏడాదికంటే ఈ ఏడాది అత్యధికులు పాల్గొని విశ్వాసంతో ప్రార్థించారు. ఈ ప్రార్థనా దినం జరగడానికి సిఎస్ఐ బిషప్ రెవ. డా॥ గోవాడ దైవాశీర్వాదం కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. మూడు నెలల ముందుగా ఈ ప్రత్యేక దినం కోసం ఏలూరులోని సేవకులందరిని సమీకరించి వారి మధ్య నెలకొన్న బేధాభిప్రాయాలను చక్కదిద్ది ప్రభువుకు మహిమ కలిగే రీతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పండుగను విజయవంతం చేసిన ఘనత గోవాడకే దక్కుతుందని పలువురు అనుకోవడం విశేషం. నింతరం డయాసిస్ పనుల మీద క్షణం తీరిక లేకుండా పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రభువు సేవలో ముందుకు దూసుకుపోతున్న బిషప్ గోవాడ ఏలూరులో ఇన్ని సంఘాలను కూడగట్టి ఐక్యతకు కొత్త భాష్యం చెప్పారు. చాలామంది సేవకులు ఈ కార్యక్రమానికి ఆసక్తి కనుపరచనప్పటికీ చివరి నిముషంలో అందరూ సహకరించి విజయవంతం చేసారు. మిగిలినవారు ఎలా ఉన్నా సిఎస్ఐ డిసి రెవ. బి.ఆనందరావు, రెవ.ఫాదర్ మైఖేల్, కన్వీనర్లుగా వ్యవహరించి తమ వంతు కర్తవ్యం నెరవేర్చడంలో సఫలీకృతులయ్యారని చెప్పాలి. కమిటీలో పేర్లు నమోదు చేయించుకున్న చాలా మంది కార్యక్రమం రోజునే కనబడడం విశేషం. ఆర్సీయం బిషప్ రైట్ రెవ. డా॥ మల్లవరపు ప్రకాష్ మాట్లాడుతూ ప్రార్థనకు ఉన్న శక్తిని గూర్చి బైబిల్‌లో




ముక్త కంఠంతో పలు అంశాలపై ప్రార్థిస్తున్న ఆర్సీయం, లూథరన్, బాప్టిస్ట్, సిఎస్ఐ, ఐసిఎం తదితర సంఘాల బిషప్‌లు

పలు సంఘటనలు గుర్తుచేసారు. కేథలిక్ బిషప్ ప్రసంగం అందరినీ హత్తుకుంది. స్థానిక ఐసిఎం బిషప్ రైట్ రెవ. డా॥జాన్ ఎస్‌డి రాజు మాట్లాడుతూ ఇదే ఐక్యత ఏలూరు నగరంలో మునుముందు కొనసాగాలని హితవు పలికారు. ఎయిఎల్‌సి మోడరేటర్ బిషప్ రైట్ రెవ. డా॥ సునీల్ భాను ప్రసంగానికి ఉపక్రమించగా సభలో చాలామంది లేచివెళ్ళిపోయారు. అత్యంత కన్నుల పండుగగా కొనసాగిన ఈ ప్రార్థనా దినంలో దేశం కోసం, రాష్ట్రం కోసం దైవజ నులు భారం కలిగి విశ్వాసంతో ప్రార్థించారు. కార్యక్రమంలో గ్రేస్ ఫెలోషిప్ చర్చి వ్యవస్థాపకులు రెవ.కె.క్రిష్టొఫర్ ఎంతో సమర్థవంతంగా క్వయిర్ నిర్వహించి సభికుల మన్ననలను పొందారు. అలాగే బ్రదర్ రవికుమార్, స్థానిక బాప్టిస్ట్ చర్చి సంఘకాపరి సతీమణి ప్రత్యేక పాటలు పాడి ప్రభువును మహిమపరిచారు. శాంతినగర్‌కు చెందిన సండేస్కూల్ పిల్లలు జాతీయ జెండా రంగు దుస్తులలో భారతదేశం కోసం ఆలపించిన గీతం అందర్నీ ఆకట్టుకొంది. కార్యక్రమం చివరిలో బిషప్‌లందరికీ స్థానిక కాపరులు మెమెంటో, శాలువలతో సత్కరించారు. బిషప్‌లందరూ కుటుంబ సమేతంగా పాల్గోవడం మరో విశేషం. కృష్ణా గోదావరి సిఎస్ఐ బిషప్ గోవాడ వారంలో రెండు రోజులు జిల్లా కేంద్రమైన ఏలూరులో ఉండాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ఆయన ఒక్కరోజు ఉంటేనే ఇంత ఐక్యత వచ్చింది అలాంటిది వారానికి రెండు రోజులు ఉంటే నగరంలో సేవకులందరూ ఏకమై ఒకే యూనియన్‌గా ఉంటారని పలువురు భావిస్తున్నారు.

**ప్రార్థనా సమయానికి జంపయిన కమిటీ సభ్యులు :** 'ప్రపంచ ప్రార్థనా దినం' అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతుండగా కమిటీలోని కొందరు సభ్యులు ప్రార్థనా సమయానికి లేకుండా (జంపయ్యారు) వెళ్ళిపోయారు. ఆఖరు ప్రార్థన వరకు ఉండి అందరు సామూహిక ప్రార్థనలు చేయవలసిన వారు మధ్యలో వెళ్ళిపోవడంతో పలువురు అసహనానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్సీయం ఫాదర్ మోజస్, ఫాదర్ బాల, బాప్టిస్ట్ చర్చి కాపరి రెవ. రంజిత్ కుమార్, మన్నా చర్చి నుండి రెవ. ఎలీషారాజు, లూథరన్ చర్చి నుండి రెవ. వై. యోహాన్, ఇసిబిసి వ్యవస్థాపకులు రెవ. జీవన్‌కుమార్, వారి బైబిల్ కాలేజి బృందం, 'బిగ్ అసోసియేషన్' అధ్యక్షుడు బ్రదర్ కారుపాటి శాంతిసాగర్, పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు, అబ్రహాం మాస్టారు, స్థానిక సంఘాల విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడలో వెల్లువెత్తిన ప్రార్థనలు

మే 23వ తేది సాయంత్రం 5:30 గంటలకు బిషప్ అజరయ్య హైస్కూల్ గ్రౌండ్‌లో మన దేశం కోసం ప్రార్థనలు జరిగాయి. విజయవాడ పాస్టర్స్ పెలోషిప్ ప్రెసిడెంట్ రెవ. రాజన్న, షేక్ జాన్ సైదా(మూలపాడు), ఎఐసిసి జనరల్ వింగ్ ప్రెసిడెంట్ యం.డబ్ల్యు జోబ్, తదితరుల ప్రార్థనలతో ఈ కార్యక్రమం మొదలయ్యింది. రెవ. అల్లూరి ప్రసాద్‌తోబాటు మరి కొందరు కలసి 'జయము జయము యేసయ్యకే జయమని పాడెదము' అంటూ పాడిన పాట చాలా బాగుంది. వేదికనలంకరించినవారిలో రెవ. డి.దేవసహాయం, అబ్రహాంసుధాకర్, ఎం. డబ్ల్యు జోబ్, మోన్‌సిగ్నోర్ వికార్‌జనరల్ ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప, రెవ. చాట్ల దేవసహా యం, రెవ. పాల్‌అబ్రహాం, ఎబినేజర్, రాజశే ఖర్, రాజన్న, రెవ. గెరా హనోకు, వై.సాల్మన్ రాజు,బి.సురేష్‌కుమార్,లింకన్, కింగ్‌స్టన్ మొద లగువారున్నారు. ఈ కార్యక్రమ నిర్వహకులైన పాస్టర్ జి. దేవరాజు ఒక దశలో వేదికపై ఉన్న ఆర్సీయం ఫాదర్ చిన్నప్ప వద్దకు వెళ్ళి చేతులు జోడించి ఫాదర్‌గారూ మీ ఆర్సీయం వారిని ఎన్నిసార్లు విమర్శించాం. దయతో క్షమించండని బహిరంగంగా మన్నింపు అడిగారు. అదేవిధంగా పాస్టర్స్ ఫెలోషిప్పుల్లో ప్రేమ లేదని ఎన్నోసార్లు తాము విమర్శించినందుకు పాస్టర్ టి. సత్యం తమ పశ్చాత్తాపాన్ని వ్యక్తంచేశారు. హాజరైనవారిలో సువార్త గాయకులు బ్రదర్ జానీ,కాంగ్రెస్ నాయకులు మెరిపో ప్రసాద్, సిరాజ్, డి.దాసు, రత్నం ఫ్రాన్సిస్, పి.రాజు,యం.యోహాను,ఎ.సూర్య చంద్రరావులున్నారు.

విశేషాలు :

- గ్రౌండ్ మొత్తం 80 శాతం ప్రజలతో నిండిపోయింది.
- వాతావరణం ఉక్కపోత దీపపు పురుగుల వల్ల చాలా మంది అసహనానికి గురయ్యారు.
- గుణదల మేరీమాత ఆర్సీయం చర్చి రెక్టర్ ఫాదర్ యం. చిన్నప్ప, ఆయనతోపాటు వచ్చిన క్యాథలిక్ ఫాదర్‌లకు మాట్లాడడానికి గాని ప్రార్థనలు చెయ్యడానికి గాని అవకాశం ఇవ్వకపోవడం ఇదే ఐక్యత కాబోలని కొందరు చర్చించుకున్నారు.
- కార్యక్రమం మధ్యలో ఎఐసిసి యూత్ వింగ్‌వారి 'ఫ్లాగ్ మార్చ్' బాగుంది.

## మహా విశాఖలో మిన్నంటిన ప్రార్థనలు

మహా విశాఖ నగరంలో మే 23న స్థానిక ఆర్కే బీచ్‌లో 'ప్రపంచ ప్రార్థనా దినం' ఆశీర్వాదకరంగా జరిగింది. రెవ. ఎన్ కృపారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ప్రపంచ ప్రార్థనా దినం ప్రాముఖ్యతను గూర్చి రెవ.ఎం.ఏ.పాల్ వివరించారు. వివిధ ప్రార్థనాంశాలను గురించి వరుసగా రెవ. సైమన్ మనోహర్, రెవ.బండి బెంజమిన్, రెవ.రత్నకిషోర్, రెవ. ఎలీషా ఆనంద్, రెవ. మోహన్‌రావు, రెవ. జార్జి, రెవ. జాన్ ఆల్బర్ట్, డా॥ లూక్, రెవ. యం.మోహన్‌రావు, శ్రీమతి మెర్సి జోనాతాన్ తదితరులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ సంఘా లకు చెందిన సంఘ కాపరులు పాల్గొని దైవ ప్రార్థనలలో ఏకీభవించారు. నగరంలోని విశ్వాసులు వేలాదిగా పాల్గొ న్నారు. ఇంకా నగరంలో సుమారు ఎనిమిది స్థలాలలో 'ప్రపంచ ప్రార్థనా దినం' జరగడం విశేషం.

## 'ప్రపంచ ప్రార్థనా దినం' కు అపూర్వ స్పందన

***(మొదటి పేజీ తరువాయి)*** ప్రార్థనలతో భూగోళం ఒక్కసారిగా తడిసిన ఆ ఆశీర్వాదకర దినం గూర్చి మన దేశంలోని ఇంకా అనేక పట్టణాలకు, పల్లెకు తెలియాల్సిన అవసరం ఉంది. ప్రతి క్రైస్తవ సంఘం ఈ బాధ్యతలో పాలుపంపులు పొందాల్సి ఉంది. ఆ మేరకు కలకట్టుగా అందరూ కృషి చెయ్యాలి. ప్రోత్సహించాలి.

ప్రపంచ దేశాలతోపాటు మన దేశంలోని అనేక నగరాలలో, పట్టణాలలో ఈ ఏడాది 'ప్రపంచ ప్రార్థనా దినం' ప్రతిచోట ఎంతో జయకరంగా జరిగినట్లు సమాచారమందింది.

అలాగే మన రాష్ట్రం విషయానికొస్తే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రాముఖ్యంగా క్రైస్తవ టి.వి. ఛానెల్స్ నేతృత్వంలో ఈ ప్రార్థనలు జరిగాయి. జంటనగరాలకు చెందిన ఇంచుమించు అన్ని డినామినేషన్ల నాయకులు ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు నగరాలతోపాటు ఏలూరు, నర్సాపురం వంటి క్రైస్తవ చారిత్రక పట్టణాల్లో కూడా 'ప్రపంచ ప్రార్థనా దినం' మే 23 న ఎంతో ఆశీర్వాదకరంగా జరిగింది.

## నర్సాపురంలో జరిగిన ప్రార్థనలు

ప॥గో॥జిల్లా నర్సాపురం కాలేజీ రోడ్డులోని కార్నర్ స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో మే 23వ తేదిన జరిగిన 'ప్రపంచ ప్రార్థనా దినం'లో ఒక్క పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు తప్ప మిగిలిన వారంతా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ కె. మోజెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థనా సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగాను, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ సంఘంలోను, సంఘానికి వెలుపల నెలకొని ఉన్న పలు అంశాలను గూర్చి భారంతో ప్రార్థించారు.


**ఆల్ ట్రూత్ బైబిల్**

**థియోటాజికల్ యూనివర్సిటి - ఇంటర్నేషనల్**

Regd. by Govt of India, ACC to JGU, Germany
H.O : Bangalore

అనుభవజ్ఞులైన పాస్టర్లకు, సువార్తికులకు సంస్థ నాయకులకు శుభవార్త!
అట్టి దైవజనులు ఇంటి వద్దనే ఉండి అతి విలువైన బైబిల్ కోర్సులు చేసుకొనే సదవకాశం!!

**Courses Offered : B.Th., B.D., M.Th., M.Div., B.Min., Ph.D., D.D**

**Ordinations :** బిషప్ డా॥ **అబ్రహాం వేల్పుల** గారిచే పాస్టర్, ఎవాంజలిస్ట్, రెవరెండ్ ఆర్డినేషన్లు మరియు డాక్టరేట్ పట్టాలు అందజేయబడును.

వివరములకు :

రెవ. డా॥ **పి. రాజారావు**
A.P. Co-ordinator
H.No.: 22-2-47, నెహ్రూనగర్
**న్యూ పాల్వంచ,** ఖమ్మం జిల్లా
**సెల్ : 9394069399**

**అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ.100/-** M.O **చేయగలరు.**

రెవ. **పి. జేమ్స్**
Co-ordinator
H.No.: 2-1-90, రాజుపేట
**మణుగూరు,** ఖమ్మం జిల్లా
**సెల్ : 9701495816**


**చిన్న పిల్లల యానిమేటెడ్ బైబిల్ వీడియో కథల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com**

# ఎపిసిఎఫ్‌సి ఆర్థిక సహాయంతో గ్రూప్-I కోచింగ్

రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి 'క్రైస్తవ సమాజం' విజయవాడ

**విజయవాడ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మరియు జగ్జీవన్‌రామ్‌ల ఐక్య భవనంలో మే 14వ తేదిన ప్రపథమంగా ఎపి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్‌వారి ఆర్థిక సహాయంతో 20 మంది క్రైస్తవ విద్యార్థులకు గ్రూప్-I కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అధిగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు మల్లాది విష్ణు విచ్చేసి ప్రారంభించారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎస్‌పి గ్రిట్టన్ విద్యార్థులకు బుక్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మెరిపో ప్రసాద్ స్టడీసర్కిల్ ఏర్పాటు ఏరీతిగా జరిగిందీ వివరించారు. కృష్ణా జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అభివృద్ధి కో-ఆర్డినేటర్ హానోకు మరియు క్రైస్తవ నాయకులు మద్దాల ఆంథోని ఇంకా అనేక మంది క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# దైవ సేవకులకు సైకిళ్ళు పంపిణీ చేసిన 'గాస్పల్ టు ది నేషన్స్'

**కాకినాడ :** సైకిళ్ళు లేని పేద పాస్టర్లకు రెండేళ్ళుగా సైకిళ్ళు అందిస్తున్న 'గాస్పల్ టు ది నేషన్స్' సంస్థ మే 30వ తేదిన 20 మందికి సైకిళ్ళు అందజేసింది. ఈ సందర్భంగా సంస్థ తపు వారికైనా తమ పూర్తి సహకారం ఉంటుందని, అలాంటి వారికోసం ఎన్నో దర్శనాలు కలిగి ఉన్నామని, దేవుడు ఇప్పటికే ద్వారాలు తెరిచారన్నారు. ఆయా ప్రాంతా



పాస్టర్లకు సైకిళ్ళు బహూకరిస్తున్న రెవ. క్రిష్టాఫర్ నూతనపాటి

డైరెక్టర్ రెవ. క్రిష్టాఫర్ నూతనపాటి మాట్లాడుతూ కనీసం సైకిళ్ళు లేని పాస్టర్లకు ఎన్ని సైకిళ్ళు ఇవ్వడానికైనా తాము సిద్ధంగా ఉన్నామని, కొన్ని రోజుల క్రితం 'నా భారత దేశపు యాత్ర' చేపట్టి ప్రతి ప్రదేశంలో ఉన్న పాస్టర్లను దర్శించిన సందర్భంలో వారు పడుతున్న ఇబ్బందులు చూసి తన మనస్సు చలించిపోయిందన్నారు. క్రైస్తవ నాయకులు, డైరెక్టర్స్, సేవా సంస్థలు సరైన భాధ్యత పోషించాలన్నారు. ఇబ్బందులు పడుతున్న ఏ ప్రాంలలో సేవ చేస్తున్నవారికి అసౌకర్యం కలగకుండా బ్యాంక్ టు బ్యాంక్ అందేలా పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్జీవోలు సమావేశమై 'లవ్ ఇండియా మినిస్ట్రీస్' అనే నెట్‌వర్క్‌ను ప్రారంభించి దానికి రెవ. క్రిష్టాఫర్‌ను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా జి. చిట్టిబాబు, సెక్రటరీగా శాస్త్రి, ట్రజరర్‌గా రెవ. డా॥ఎస్ జార్జి బాబు ఉన్నారు.

# కుటుంబ సమేతంగా ఇజ్రాయిల్ పర్యటించిన జోసెఫ్ మోజెస్

మే 23 వ తేది ఆదివారం మధ్యాహ్నం విజయవాడనుండి బయలుదేరి ఇశ్రాయేల్, జోర్థాన్, పాలస్తీనా, ఈజిప్ట్ దేశాలు పర్యటించి కుటుంబ సమేతం దిగ్విజయంగా హోలీ ల్యాండ్ యాత్రను ముగించుకొని స్వదేశానికి క్షేమంగా వచ్చిన 'గాస్పల్ టార్చ్ ఛారిటబుల్ ట్రస్ మిషన్' వ్యవస్థాపకులు రెవ. జోసెఫ్ మోజెస్(విజయవాడ) జూన్ 6వ తేదిన మహానాడు రోడ్డులో గల 'గాస్పల్ టార్చ్ ఛారిటబుల్ ట్రస్ మిషన్' సెంటర్‌లో కృతజ్ఞతా కూడికను ఏర్పాటు చేసి ఆరాధన ద్వారా దేవుని మహిమ పరిచారు. ఈ సందర్భంగా మా విజయవాడ ప్రతినిధితో రెవ. మోజెస్ సతీమణి శ్రీమతి ఆనీ జోసెఫ్ ముచ్చటిస్తూ ప్రతి విశ్వాసి తమ జీవితంలో ఇజ్రాయేల్, జోర్థాన్, పాలస్తీనా, ఈజిప్ట్‌లను సందర్శిస్తే దీవెనకరంగా ఉంటుందని, బ్లాక్&వైట్‌లో బైబిల్ చదివినవారు పై ప్రాంతాలు సందర్శిస్తే బైబిల్‌ని కలర్‌లో చదివినట్లుంటుందని తన్మయంతో చెప్పారు.



దుప్పట్లు అందజేస్తున్న ఎడిటర్లు శివాజీరాజు, సుధీర్‌బాబు, శ్యాంబాబు, డేనియల్

దుప్పట్లు అందజేస్తున్న జిల్లా ఎన్సీసిఎల్ డైరెక్టర్ శివశంకర్, ప్రక్కన రెవ. జోసెఫ్ మోజెస్

# పేదలకు, వృద్ధులకు, యాచకులకు దుప్పట్లు పంచిన బర్తమయిస్ ప్రాజెక్ట్ విజయవాడ శాఖ

**విజయవాడ :** ఇటీవల కాలంలో లైలా తుఫాను కోస్తా జిల్లాలను అతలాకుతలం చేసిన సంధర్భంగా తారకరామనగర్, రామలింగేశ్వర రావునగర్, బెంజిసర్కిల్ ప్రాంతంలోని పేదలకు 'బర్తమయిస్ ప్రాజెక్ట్' ద్వారా దుప్పట్లు పంపిణీ చేశారు. రానున్న వర్షాకాలం, సీతాకాలాల్లో చలినుండి కాపాడుకోడానికి వారికి వీటిని పంపిణీచేసినట్లు ప్రాజెక్ట్ నేషనల్ ట్రైనింగ్ కోర్డినేటర్ పాటిబండ్ల సుధీర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా దుప్పట్లను బహూకరించిన ప్రాజెక్ట్ నేషనల్ డైరెక్టర్ రెవ. విలియం ప్రసాద్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

'బర్తమయి కమ్యూనిటీ ట్రాన్సఫర్మేషన్ ప్రాజెక్ట్' విజయవాడ బ్రాంచి ఆధ్వర్యంలో స్థానిక మహానాడు రోడ్డులోని 'గాస్పల్ టార్చ్' మిషన్ సెంటర్లో జూన్ 3వ తేది ఉదయం 10 గంటలకు ఏర్పాటైన ఈ కార్యక్రమంలో వృద్ధులకు, యాచకులకు, పేదలకు దుప్పట్లు పంపిణీచేశారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కృష్ణా జిల్లా ఎన్సీఎల్పీ మరియు ఐకెడి జిల్లా ప్రాజెక్ట్ అధికారి శివశంకర్ మాట్లాడుతూ 'బర్తమయిస్ ప్రాజెక్ట్' ఆధ్వర్యంలో పేదలను వృద్ధులను ఆదరించడం, తగిన కాలంలో క్రీస్తు ప్రేమను వారికి అందించడం అభినందయమన్నారు.

ఈ సందర్భంగా 'గాస్పెట్ టార్చ్ ఫెలోషిప్' డైరెక్టర్ రెవ. డా॥ కె. జోసెఫ్ మోజెస్ మాట్లాడుతూ పేదలను ఆదుకునే మనస్తత్వం ప్రతి వ్యక్తికి దేవుడే ఇస్తాడని అటువంటి మనస్సు 'బర్తమయిస్ ప్రాజెక్టు' వారికి దేవుని ద్వారా మాత్రమే ఇవ్వబడిందని నమ్ముతూ, దేవుని స్తుతిస్తూ, భవిష్యత్తులో దేవుని నామంలో విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నానన్నారు.

ప్రత్యేక అతిధిగా పాల్గొన్న 'స్వర్ణదీపిక' ఎడిటర్ బి. శివాజీరాజు మాట్లాడుతూ ఈ లోకంలో జీవించే అందరూ ప్రభువైన యేసు క్రీస్తుని స్వంత రక్షకునిగా అంగీకరించి, మాదిరికరమైన జీవితం జీవిస్తూ పరలోక బహుమానాలు పొందుటకు, నిత్యజీవము పొందుటకు ప్రయాసపడాలని పిలుపునిస్తూ కార్యక్రమ నిర్వహకులను అభినందించారు. అదేవిధంగా 'సువార్త వెలుగు' పత్రిక ఎడిటర్ జి. శ్యాంబాబు, 'సువార్త దీపిక' ఎడిటర్ కోలా డేనియల్ సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించి, భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టే శక్తియుక్తులను దేవుడు వారికి ప్రసాదించాలని తాము కోరుకుంటున్నామన్నారు. 'స్వచ్ఛంద వాణి' సంపాదకులు మరియు ఈ కార్యక్రమ నిర్వహకులు సుధీర్‌బాబు పాటిబండ్ల విచ్చేసిన అతిధులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కాగా ఈ కార్యక్రమానికున్న విశిష్టత ఏమిటంటే ప్రతి కార్యక్రమంలో క్రైస్తవ పత్రికల ఎడిటర్లు జరిగే కార్యక్రమాన్ని వీక్షించి వాటిని ప్రచురించడం జరుగుతుంది. అయితే ఈ కార్యక్రమం అంతా క్రైస్తవ నాయకులు, క్రైస్తవ పత్రికల ఎడిటర్ల పర్యవేక్షణతో, నడిపింపుతో, ప్రార్థనలతో ప్రారంభించబడి, ప్రార్థనతో ముగించబడింది.

## ఐపియం ఆధ్వర్యంలో జరిగిన నాయకుల సదస్సు

# భవిష్యత్ పరిచర్యల కొరకు ప్రార్థించండి : ఐపిఎం వ్యవస్థాపకులు రెవ. ఇమ్మానుయేల్


విదేశీ దైవజనుల ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోనికి అనువదిస్తున్న రెవ. ఇమ్మానుయేల్, హాజరైన దైవ సేవకులు

**విజయవాడ :** 'ఇండియన్ ప్రేయర్ హౌస్ మిషన్'(ఐపియం) నిర్వహించిన లీడర్స్ గెట్ టుగెదర్ మే 5వ తేది ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం టిక్కిల్ రోడ్డులోని ఫుడ్ ప్లాజాలో జరిగింది. పాస్టర్ దైవప్రకాశ్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పాస్టర్ హానోకు వాక్యోపదేశం చేశారు. బిషప్ జి. రక్షణానందం ఆశీసులందించారు. హాజరైనవారిలో రెవ. రాజన్న, రెవ. బి. అబ్రహాం, పాస్టర్ ఎం. మాథ్యూస్, ఎన్. దేవరాజు తదితరులున్నారు. ఆశ 25వ తేది మంగళవారం సా॥ 6గం॥లకు జింఖానా గ్రౌండ్స్‌లో సువార్త స్వస్థత సభ కూడా జయకరంగా జరిగింది. భవిష్య త్తులో పరిచర్య అభివృద్ధి నిమిత్తం ప్రార్థించ వలసినదిగా వ్యవస్థాపకులు రెవ. ఇమ్మానుయేల్ కోరారు.


ELIM SCHOOL OF PREACHING

Established by Church of Christ

బైబిల్ తర్ఫీదు కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి

త్వరపడండి! సీట్లు పరిమితం!!

- సువార్త సేవయందు ఆసక్తి కలిగి 20 సం॥లు వయస్సు పైబడినవారై యుండవలెను.
- ఉచిత భోజన వసతులు కలవు.
- నెలకు రూ. 200/-లు స్కాలర్‌షిప్ సదుపాయము కలదు.
- శని, ఆదివారములలో ప్రయోగాత్మక తర్ఫీదు ఇవ్వబడును.
- ఆసక్తి కలిగినవారు ఈ క్రింది చిరునామాకు జూన్ 26, 2010 లోపు రూ. 10/-లు మనియార్డరు పంపి దరఖాస్తు పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేది జూన్ 28, 2010

ఇంటర్వ్యూ తేది జూలై 1, 2010

క్లాసుల ప్రారంభం జూలై 6, 2010

సంప్రదించవలసిన చిరునామా

డైరెక్టర్

ఏలీమ్ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

చర్చి ఆఫ్ క్రైస్ట్ క్యాంపస్

పూలపల్లి, పాలకొల్లు - 534 260

ఫోన్ : 08814 - 227591












యేసు రక్షించును యేసు స్వస్థపరచును

JESUS POWER OF PRAYER

భూతవైద్యము, తాయత్తులు,సోదిని ఆశ్రయిస్తే శాపం.

'దయ్యములను వెళ్ళగొట్టుడి' మత్తయి 10:8

'నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు' మార్కు16:17

'ప్రార్థన వలననే గాని మరి దేనివలనైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని యేసు చెప్పెను'

'క్రైస్తవ సమాజం' సంవత్సర చందా/యాడ్స్ కొరకు : బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్, దైవసేవకుడు వించిపేట, విజయవాడ -1, సెల్ : 9391450191


చిన్న పిల్లల యానిమేటెడ్ బైబిల్ వీడియో కథల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

● ఇది 'క్రైస్తవ సమాజం' ప్రత్యేకం

# ఒకరి మతాన్ని బలవంతంగా మార్చడం అసాధ్యం

# ఆ పదం అర్థం లేనిది

**'క్రైస్తవ సమాజం'తో దివంగత ముఖ్యమంత్రి డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి సోదరి సిస్టర్ విమలా రెడ్డి ప్రత్యేక ఇంటర్వ్యూ**

*డి. ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప॥గో॥జిల్లా*



*దివంగత ముఖ్యమంత్రి డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి సోదరి శ్రీమతి విమలారెడ్డి ప్రభువు పనిలో సాగిపోతూ క్రీస్తునెరుగని ఎంతో మందికి ఆయనను పరిచయం చేస్తూ, ఆయన ప్రేమను పంచిపెడుతున్నారు. అన్నయ్య రాజశేఖరరెడ్డి జీవించిన దినాలలో కూడా సోదరి విమలారెడ్డి కించిత్ గర్వం కూడా లేకుండా అన్న బాటలోనే తన వద్దకు వచ్చిన వారికి తన చేతనైన సహాయం చేస్తూ ఆదర్శ క్రైస్తవ మహిళగా మంచి గుర్తింపు పొందారు. స్త్రీల మధ్య పరిచర్యను సాగిస్తూ తమ అమూల్యమైన సాక్ష్యం ద్వారా ఎంతో మందిని ప్రభువు మార్గంలోనికి నడిపిస్తున్నారు. 2010 మే 3వ తేదిన పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు విచ్చేసిన సందర్భంలో 'క్రైస్తవ సమాజం' ఆమెను పలుకరించింది. ఎన్నో లోతైన సత్యాలను, ప్రభువులో ఆమె సాగిపోతున్న వైనాన్ని 'క్రైస్తవ సమాజం' ప్రతినిధికి చక్కగా వివరించారు. ఆ విశేషాలను మీ ముందుంచుతున్నాం.*

***(గత సంచిక తరువాయి భాగం)***

**క్రై.స :** సిస్టర్, దేశంలో, రాష్ట్రంలో ఎక్కడబడితే అక్కడ బలవంతంగాను, ప్రలోభాలకు గురిచేసి మతం మారుస్తున్నారంటూ క్రైస్తవులపై అనేక క్రైస్తవ వ్యతిరేకులు చేస్తున్న ప్రచారంపై మీరేమంటారు?

**సిస్టర్ విమలారెడ్డి :** అసలు బలవంతంగా ఒకరి మతాన్ని మార్చడం సాధ్యమయ్యే పనికాదు. మనలాంటి ప్రజాస్వామ్య దేశంలో అంతకన్నా సాధ్యం కాదు. ఇది మనుష్యులకు సాధ్యం కాదు. మేము మా కుటుంబం మాకు మేముగా స్వచ్ఛందంగానే ప్రేరణతో మారాము. అంతే తప్ప ఎవరో మారిస్తే మారిపోయేంత చిన్న విషయం కాదు. అసలు వారు ఉపయోగిస్తున్న పదజాలమే తప్పు.

**క్రై.స :** ఇప్పటి వరకు మీ ద్వారా అంటే మీరు చేస్తున్న పరిచర్య ద్వారా ఎంత మంది రక్షణ పొందారు?

**సిస్టర్ విమలారెడ్డి :** సంఖ్య ఇక్కడ ముఖ్యం కాదు. విత్తనం వేయడం నా వంతు ఫలించడం అనే విషయాన్ని ప్రభువు చూసుకుంటారు.

**క్రై.స :** సిస్టర్! మీరు ఎక్కడా పెద్ద పెద్ద సభలకు వెళ్ళి వాక్యం ఎందుకు చెప్పరు? ఒక ముఖ్యమంత్రి చెల్లెలుగా మీకు అపూర్వ స్పందన ఉంటుంది కదా! అది మీరు ఎందుకు ఉపయోగించుకోలేదు.

**సిస్టర్ విమలారెడ్డి :** (పెద్దగా నవ్వి) పెద్ద పెద్ద సభల కంటే చిన్న చిన్న సభలకే నేను ఎక్కువ ప్రాముఖ్యతనిస్తాను. ఎందుకంటే వేల సంఖ్యలో హాజరయ్యే వారి కంటే చిన్న మందగా కూడుకున్న వారి మధ్య వాక్యం చెప్పి వారిని ప్రభువు వైపు త్రిప్పడం చాలా సులువు.

**క్రై.స :** నేటి దినాల్లో ఐక్యత అనేది లేదు. దీని పై మీ కామెంట్...

**సిస్టర్ విమలారెడ్డి :** ఐక్యత అంటే యేసయ్య ప్రేమను కలిగి ఉండడమే. యేసు ప్రేమను అందరూ పంచుకోవాలి. అసలు క్రైస్తవ్యం అంటేనే ప్రేమ. ప్రేమ కల్గి ఉండకపోతే ప్రభువు కృపను పొందుకో లేరు.

**క్రై.స :** సిస్టర్, చివరిగా ఓ ప్రశ్న. మీరు ఏ సహవాసానికి వెళుతుంటారు?

**సిస్టర్ విమలారెడ్డి :** మణికొండ ఏరియాలో లైఫ్ చర్చి ఉంది. అక్కడే ఆరాధనకు హాజరవుతాను.

**క్రై.స :** సిస్టర్ మీరు ఏలూరు రావడానికి కారణం ఏమిటో చెప్పలేదు.

**సిస్టర్ విమల :** మొదట్లో అడగవలసిన ప్రశ్న చివర్లో అడిగారు అయినా పర్వాలేదు. ఏలూరు ఆర్సీయం వారు ఒక మీటింగ్ హాల్ నిర్మించి దానికి మా అమ్మ జయమ్మగారి పేరు పెట్టారు. నా చేతుల మీదుగా దానిని ప్రారంభించాలని కోరగా ఇక్కడకు రావడం జరిగింది.

***పాఠకులెల్లరు సిస్టర్ విమలారెడ్డిగారి పరిచర్య నిమిత్తం, డా॥ వైయస్ విడిచి వెళ్ళిన కుటుంబం నిమిత్తం ప్రత్యేకంగా ప్రార్థించాలని మనవి.***

క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి ప్రేయర్ టవర్ (రాజమండ్రి)నందు వంతుల వారీగా ప్రార్థనలు చేయుటకు ప్రార్థనాపరులైన స్త్రీ, పురుషులు కావలెను.
వివరములకు : 9440176050

# ప్రేయర్ టవర్‌కు త్వరలో టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు

## క్రైస్ట్ బాప్టిస్ట్ ప్రేయర్ టవర్ ప్రారంభోత్సవంలో రెవ. ఆర్థర్ ప్రసాద్

*జాన్ జి.టి. రాయ్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి*

**రాజమండ్రి**(తూ॥గో॥జిల్లా) : క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి 6వ వార్షికోత్సవం మరియు ప్రేయర్ టవర్ ప్రారంభోత్సవం ధవళేశ్వరం సిరిడి సాయినగర్‌లో ఘనంగా జరిగింది. క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి డైరెక్టర్ రెవ. టి.ఆర్థర్ ప్రసాద్ మాట్లాడుతూ చర్చి మరియు ప్రేయర్ టవర్ నిర్మించడం కేవలం దేవుని కృపేనని, చర్చి నిర్మించాలనే ఆలోచనే లేని మాకు ఈ స్థలం దేవుడే నిర్ణయించాడన్నారు. ఆ తర్వాతనే స్థలం, చర్చి, ప్రేయర్ టవర్‌ను గూర్చి ప్రార్థించి ఒక సూచక క్రియను అడుగగా అక్షరాల దేవుడు అది నెరవేర్చాడన్నారు. కేవలం రూ. 10/-(పది రూపా యిలు)లతో పని ప్రారంభించానని, అది మొదలు కొని అత్యంత ఖర్చుతో కూడిన సుమారు నాలుగు వందల మంది పట్టే ఎ.సి చర్చి నిర్మాణం, ముప్పై మంది పట్టే ఎ.సి ప్రేయర్ టవర్ నిర్మాణం వరకు మా విశ్వాసాన్ని గుర్తించి ప్రభువే ద్వారాలు తెరిచారన్నారు. క్రైస్తవ జీవితంలో అతి ప్రాముఖ్యమైన ప్రార్థననే నేటి దినాల్లో కోల్పోతున్నారని, పాస్టర్స్ ఫెలోషిప్‌ల్లో, సంఘాల్లో ప్రార్థనా వీరులు లేవాలన్నారు.



ప్రేయర్ టవర్‌ను ప్రారంభిస్తున్న రెవ. ప్రతాప్ సిన్హా
చిత్రంలో ఎడమ రెవ. ఆర్థర్ ప్రసాద్, కుడి రెవ. డేనియల్ పాల్

అభద్రతతో, అశాంతితో, వేర్పాటు వాదంతో అల్లకల్లోలమౌతున్న ప్రపంచ దేశాల కొరకు, మన దేశం మరియు రాష్ట్రం కొరకు ప్రార్థించాలని గుర్తుచేసారు. అలా ప్రార్థించేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎ.సి., అన్ని సౌకర్యాలు చేశామన్నారు. అలాగే ఈ ప్రేయర్ టవర్‌కు త్వరలో టోల్ ఫ్రీ నెంబరుతో టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తామని, ప్రార్థనా సహాయం కోరేవారు ఉచితంగా ఫోన్ చెయ్యవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. డా॥ ప్రతాప్ సిన్హా కొమానపల్లి మాట్లాడుతూ ఇంత ఎత్తైన స్థలంలో ఈ ప్రేయర్ టవర్ చాలా చక్కగా ఉందని, ఇది ఎత్తైన పర్వతంపై దేవుని ఆలయము, ప్రార్థనా గోపురాలను గుర్తుచేస్తుందన్నారు. దీనిలో ప్రార్థించే ప్రతి అంశానికి ప్రభువు జవాబు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన రెవ. డా॥ డేనియల్ పాల్ (తూ॥గో॥జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ) మాట్లాడుతూ ఇస్సాకు క్షామ కాలంలో ఒక లోయలో నాటిన విత్తనములను దేవుడు దీవించాడని, దానిని పోలి ఇక్కడ ఆశ్చర్య కార్యాలు ప్రభువే చేశారని, ఇస్సాకు మరలా అత్యధికముగా దీవించబడుటకు కారణం ప్రార్థనేనన్నారు. కార్యక్రమంలో రెవ. టి.ఎనోష్ సునందన్, కరుణాకర్, గిద్యోను, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన 'రీచ్ ఆల్ నేషన్స్ మినిస్ట్రీస్' ఒకరోజు సేవకుల సదస్సు

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : 'రీచ్ ఆల్ నేషన్స్ మినిస్ట్రీస్' వారి ఆధ్వర్యంలో జూన్ 8వ తేది మంగళవారం స్థానిక గన్‌బజార్ ప్రాంతంలో గ్రేస్ ఫెలోషిప్ చర్చివారు ఏర్పాటు చేసిన ఒక రోజు దైవ సేవకుల సదస్సు ఎంతో ఘనంగా జరిగింది. స్థానిక సంఘకాపరి క్రిష్టాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సదస్సుకు 60 మంది హాజరై సేవలోని మెళకువలను గూర్చి తెలుసుకున్నారు. విదేశాలనుండి విచ్చేసిన టిజిటి టీమ్ సేవకులకు ఎన్నో విలువైన హెచ్చరికలు చేసారు. సేవాజీవితంలో ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా వెను తిరుగకూడదని చెప్పారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎంతో ఓపికగా కూర్చుని సేవకులు వాక్యం విన్నారు. కృష్ణా జిల్లా వెంట్రప్రగడకు చెందిన సేవకుడు విజయ శాస్త్రి మిషనరీల మాటలను తెలుగులోనికి తర్జుమా చేసి అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించారు.




ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

ది హెబ్రోను బైబిల్ కాలేజ్ ఆఫ్ థియాలజి
THE HEBRON BIBLE COLLEGE OF THEOLOGY
Approved by The Hebron Open University of Christian Research and Training.
Govt. Regn. No. 138/06, (Autonomous) India and International USA
C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. యం.డబ్ల్యు. జోబ్, B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, విజయవాడ-520 003
ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167

తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# సోదరుల రక్షణకు త్యాగాలు అవసరం

## 'నా భారత దేశపు యాత్ర' చేపట్టిన రెవరెండ్ క్రిష్టాఫర్ పిలుపు

***'నా భారత దేశపు యాత్ర'లో పరిశుద్ధాత్మ దేవుడే మాతో వచ్చియున్నారు. ఆర్థిక సమస్యలు, ప్రయాణాల్లో ఎదెరయ్యే సమస్యలు, అనేక భయంకర ప్రమాదాల నుండి ఆయనే మమ్మును తప్పించి బలముగా వాడుకున్నారు. 11 రాష్ట్రాలు పర్యటించి దేవుని సేవకుల యొక్క స్థితిగతులు, వారు పడుతున్న ప్రయాస, ఇబ్బందులు స్వయంగా చూచి, ఆ ప్రాంతాల కొరకు, రాష్ట్ర నాయకుల కొరకు ప్రార్థించే గొప్ప తరుణాన్ని దేవుడు మాకనుగ్రహించారు. ఇంకా సువార్త అందని ప్రాంతాలున్నాయనే విషయం మమ్మును కదిలించివేసింది. మన తోటి భారతీయుల రక్షణ కొరకు భారతీయులమైన మనము త్యాగాలు చేయవలసిన అవసరం ఉంది.***

***మిగతా రాష్ట్రాల పర్యటన త్వరలో పూర్తి చేసి నా బాధ్యతగా సహాయం లేని సేవకులకు సహాయమందించి సువార్త అందని ప్రదేశాలకు సువార్తికులను పంపించనున్నాము.***



భారత దేశమంతా పర్యటించి ఆయా రాష్ట్రాలలో సేవ జరుగుతున్న తీరు, దైవ సేవకుల పడుతున్న కష్టం, ప్రయాసను స్వయంగా తెలిసికొని ప్రార్థించుట కొరకు కాకినాడకు చెందిన 'గాస్పల్ టు ది నేషన్స్' సంస్థాధినేత రెవ. క్రిష్టాఫర్ నూతనపాటి నడుం బిగించి ఈ ఏడాది 11 రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలు దర్శించి ఎక్కడెక్కడ సేవ ఎలా జరుగుతోంది, ఆయా ప్రాంతాలలో సేవకుల పడుతున్న ఇబ్బందులేవిటో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంకా సువార్త అందని ప్రాంతాలెన్నో ఆయన తన యాత్రలో కనుగొన్నారు. రానున్న దినాలలో అనేక మంది సేవకులకు ప్రాంతాలకు అతీతంగా సహాయమందించుటకు తాము సిద్ధంగా ఉన్నట్లు, సువార్త అందని అనేక ప్రాంతాలకు సువార్తికులను పంపించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ఆయన కోరారు.



సేవా సంస్థలు, సంఘాల సేవా విధానాలను అడిగి తెలుసుకుంటున్న రెవ. క్రిష్టాఫర్



సంఘాల సందర్శన...







ప్రాంతీయ సేవకులు, విశ్వాస బృందాలతో...





బంగారం పండించేవాడైనా నీకు యేసు అవసరం





దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఇండియా గేటు వద్ద









# సంతోషము - ఆనందము
## Happiness - Joy


శ్రీమతి బి. విమలా రెడ్డి

ప్రభువునందు ప్రియులైన పాఠకులందరికీ యేసు క్రీస్తు నామమున శుభములు.

అపో॥ పౌలు ఫిలిప్పీయులకు రాసిన పత్రికలో(4:4-7) 'ఎల్లప్పుడును ప్రభువు నందు ఆనందించుడి మరలా చెప్పుదును ఆనందించుడి' అంటున్నాడు. మనము ఆనందిచడం ఎందుకంత ముఖ్యమో మూడు కారణాలలో రెండు కారణాలను గూర్చి గత సంచికలో తెలుసుకున్నాం. ఇక మూడవ కారణమేంటో తెలుసుకుందాం.

3. మనలోని ఆనందాన్ని చూసి యేసు ప్రభువుని ఎరుగనివారు కూడా ఆయనను కనుగొనాలని ఆశిస్తారు. మనమెప్పుడూ బాధపడుతూ, ఇతరులమీద సణుగుతూ పోట్లాడుతూ దుఃఖాభరిత హృదయాలతో ఉంటే క్రైస్తవులవ్వాలని ఎవరూ కోరుకోరు. మన ఇంటివారు కూడా ఇంట్లో ఆనంకర వాతావరణాన్ని కోరుకుంటారు. ప్రపంచంలోని వివిధ దేశాలలో క్రీస్తు సంఘము తొందరగా వ్యాపించుటకు కారణం హింస పొందుతున్నా, క్రైస్తవులు ఆనందంగా ఉండడమే!

పౌలు తాను ఏర్పరచిన సంఘస్తులందరికీ ఎల్లప్పుడూ సంతోషంగా ఉండమని చెబుతున్నాడు. ఆత్మలోని ఆనందము కేవలము దేవుని దగ్గరనుండి ఉచితంగా వస్తుంది. మన చుట్టూ దుఃఖించేవారున్నప్పుడు వారి మధ్య నుండి వెళ్ళిపోవాలనే కోరిక మనలో పుడుతుంది. మనమీ ఆనందాన్ని కొనలేము. మన దగ్గర ఏమి ఉన్నా లేకపోయినా సజీవుడైన దేవుడు, మన రక్షకుడైన యేసు క్రీస్తు మనతో ఉన్నాడను విశ్వాసమును పరిపూర్ణంగా కలిగి ఉన్నప్పుడు మనలోకి ఈ ఆనందం వస్తుంది. ఈ విషయాన్ని హబక్కూకు ప్రవక్త చక్కటి వాక్యాలలో పొందుపరుస్తున్నాడు (హబక్కూకు 3:17,18) వచనాల్లో ఈ విధంగా వ్రాయబడి ఉంది:

*'అంజూరపు చెట్లు పూయకుండినను*
*ద్రాక్ష చెట్లు ఫలియింపకపోయినను*
*ఒలీవ చెట్లు కాపు లేక యుండినను*
*చేనులోని పైరు పంటకు రాకపోయినను*
*గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను*
*సాలలో పశువులు లేకపోయినను*
*నేను యెహోవాయందు ఆనందించెదను.*
*నా రక్షణకర్తయగు నా దేవునియందు నేను సంతోషించెదను.'*

ఎంత గొప్ప ఆనందమో గమనించండి. పైన చెప్పినవన్నీ లేకపోయినను మనకున్న వాటియందు ఆనందించాలి, కృతజ్ఞతలు చెల్లించుకోవాలి. గాలి, వెలుతురు, కొండలు, ప్రకృతిలోని అందాలు, పక్షులు- ఇవన్నీ దేవుడు మనకు ఉదారంగా ఇచ్చిన బహుమతులు. మనము ప్రభువుతో సాన్నిహిత్యము పెంచుకునేకొద్దీ మనలో ఆనందం ఎక్కువౌతూ ఉంటుంది. పొంగి పొరలి ఇతరులకు ప్రవహిస్తుంది.


మనము యేసు ప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించినపుడు ఆయన గొప్ప ఆనందం మనకు అనుగ్రహిస్తాడు. సైతాను మనలో ఆనందాన్ని హరించడానికి విశ్వప్రయత్నం చేస్తుంటాడు. కాని మన ఆనందం దేవుని దగ్గర నుండి వచ్చినది కాబట్టి వాడి ప్రయత్నాలు ఫలించవు.

రోమా 12:15లో పౌలు "సంతోషించువారితో సంతోషించుడి' అంటున్నాడు. కొన్ని సార్లు మన తోటివారు సంతోషంగా ఉన్నప్పుడు అసూయచేత వారి సంతోషంలో పాలుపంచుకోలేము. తప్పిపోయిన కుమారుని ఉపమానంలో తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చాడనే సంతోషంతో తండ్రి విందు ఏర్పాటు చేయడము పెద్ద కుమారునికి నచ్చలేదు. అతను అసూయపడ్డాడు. దేవుని దృష్టిలో ఇది గొప్ప పాపము. గలతీ 5:21లో అసూయ కలిగి ఉన్నావారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని చెప్పబడింది. రోమా 14:17లో 'దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు, సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది" అని వ్రాయబడి ఉంది. మన మనసు,మన హృదయము పరిశుద్ధాత్మ ఆధీనములో ఉంటే మన సహోదరుడు మరియు మనము కలసి నీతి,సమాధానము, పరిశుద్ధాత్మయందలి ఆనందములోనికి నడిపించబడతాము. ప్రార్థన ద్వారా మనము సమస్తానందము పొందగలము.

పౌలు 'ప్రభువునందు ఆనందించుడి' అనే మాట పదేపదే చెపుతున్నాడు. ఈ మాట ఒక సూచనలా కాకుండా ఆజ్ఞ అని చెప్తున్నాడు. కేవలము మాటలతోనే కాక చేతల ద్వారా చూపించాడు. అపో॥కార్య 16:25లో 'మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవుని ప్రార్థించుచు కీర్తనలు పాడుచు నుండిరి. ఖైదీలు వినుచుండిరి'. ఆ సమయంలో పౌలు చెఱసాలలో శరీరం నిండా కొరడా దెబ్బలతో తగిలిన గాయాలు, వాటి నుండి కారిన రక్తం, ఆ రక్తము కడగడానికి ఎవరూ లేక ఎండిన రక్తపు చారలు. ఆ స్థితిలో స్తోత్రాలు చెల్లించడానికి కారణము అతని మనస్సానందము.

దేవుని ఆశీర్వాదము, కృప, సహవాసంలో సంతోషముంది. అందువల్లనే కష్టాలు, శ్రమలూ మన ఆనందాన్ని తీసివేయలేవు. దేవుని ధ్వజం క్రింద ఆయన ఆనందాన్ని తీసుకొని మనము జీవిత పోరాటంలోకి చొచ్చుకు పోతూ ఉంటే, దేవుడు మనకు తోడై ఉండి విజయం చేకూరుస్తాడు. అతి బలహీన విశ్వాసికూడా ఆనందంతో దేవుని స్తుతిస్తుంటే సైతాను తోక ముడిచి పరుగెడతాడు. మనమందరము కూడా సదా దేవునిలో ఆనందించాలని దేవుని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను.

**ప్రభువు కృపలో మీ**
**విమలారెడ్డి**




- ఆచార్య డా॥ ఆరార్కేమూర్తి ఆరోగ్యం నిమిత్తం.
- పత్రికకు ఒక అత్యాధునిక ల్యాప్‌టాప్ అత్యవసరం
- పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు వ్రాయనున్న విద్యార్థులకు జయముకల్గు నిమిత్తం.
- పేరనోయిడ్ స్కిజోఫినియా అనే మానసిన వ్యాధి నుండి బి.శ్రీనివాస్(యౌవనస్తుడు)కు విడుదల స్వస్థత కొరకు.
- సహో॥ డి.జోషి (వెల్డర్&ఇవాంజలిస్ట్) కుమారుడు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి, ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో కోమా నుండి ఇప్పుడిప్పుడే కోల్కుంటున్నారు. మీ అందరి ప్రార్థనలవల్ల ఇప్పుడిప్పుడే మాట్లాడగల్గుతున్నారు. వారి సంపూర్ణ స్వస్థత నిమిత్తం. ఆర్థిక అవసరతల నిమిత్తం.
- కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఎం) నాయకులు సిహెచ్ మురళీధర్‌కు మంచి ఆరోగ్యం కొరకు మరియు రక్షింపబడి బాప్తీస్మం పొందునట్లు.
- బి.మహిమ, శాంతి, బి.శ్రీలక్ష్మి, సునీత, ఎస్తేర్‌రాణి, వీరికి త్వరగా వివాహం జరగాలని 'యేసే పరిష్కారం టి.వి. పరిచర్య నిమిత్తం.
- 'వెలుగు' ప్రింటింగ్ ప్రెస్ ద్వారా సేవ విస్తరించులాగున.
- విజయవాడ అలీం బాషా (10వ తరగతి), కరీనాఫిర్‌దౌన్(3వ తరగతి) వీరికి చదువుమీద శ్రద్ధ-జ్ఞాపకశక్తి కొరకు.
- మేఘన స్వచ్ఛంద సేవా సంస్థ నిమిత్తం. సంస్థ ద్వారా జరిగే కార్యక్రమాల నిమిత్తం. సభ్యుల నిమిత్తం.
- ప॥గో॥జిల్లా ఏలూరులో క్రైస్తవ నాయకుల మధ్య ఐక్యత నిమిత్తం.
- ఏలూరు 'సోషల్ సర్వీస్ సెంటర్' ద్వారా జరిగే సేవ నిమిత్తం. డైరెక్టర్ ఫాదర్ మోజస్ నిమిత్తం.
- ప్రముఖ చిత్రకారుడు, ప॥గో॥జిల్లా పాలకొల్లు వాస్తవ్యులు డా॥ ఎం. ఉదయ్ కుమార్ ఆసుపత్రి నుండి డిస్‌చార్జ్ అయ్యారు. సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.

**మీ ప్రార్థనావసరతలు మాకు వ్రాయండి. ఉచితంగా ప్రచురించడమే కాకుండా 'క్రైస్తవ సమాజం' మీకోసం ప్రత్యేకంగా ప్రార్థిస్తుంది.**

# భగ్గుమంటున్న భూగోళం పొంచిఉన్న అంతం

*(మొదటి పేజీ తరువాయి)* సహజత్వాన్ని ఆస్వాదించ నివ్వాలి. క్రైస్తవ సంఘం మరింత బాధ్యత వహించాలి. ఇది ఆధ్యాత్మిక అంశం కాదన్న భావనతో ఉండరాదు. దేవుడు మనకు ఇచ్చిన వరప్రసాదం ఈ ప్రకృతి. దీనిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. అందుకే ప్రతి సంఘంలో ఈ విషయంపై చర్చ జరగాలి. పర్యావరణ పరిరక్షణకు తగు చర్యలు చేపట్టాలి.

అంతమాత్రమే కాదు ఈ మార్పులన్నీ దేవుని వాక్యానుసారం జరుగుతున్నవే గనుక గమనించి అంతానికి ఇంకా ఎంతో దూరం లేదని గ్రహించి బేధాలు విబేధాలు, పంతాలు పట్టింపులకు స్వస్థి పలికి మన సంఘాలను మనం చక్కదిద్దుకొంటూ దేవుని రాజ్య సువార్తను మరింత విరివిగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని మనం గ్రహించాలి.

# తొండంగి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

*పాస్టర్ పులి ప్రకాష్, శంఖవరం, తూ॥గో॥జిల్లా*

తొండంగి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏప్రిల్ 27వ తేది మంగళవారం స్థానిక దైవజనులు డా॥ యు. దివాకర్‌చే నిర్వహించబడుచున్న ఆలయంలో జరిగింది. నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా డా॥ యు.దివాకర్, అధ్యక్షులుగా రెవ. యు.పాల్‌సన్, సెక్రటరీగా రెవ. ఎమ్. షాలేమ్‌రాజ్, ట్రజరర్‌గా బి.అబ్రహాం, చీఫ్ ఎడ్వయిజర్స్‌గా రెవ.పి.ఎన్.రావు, రెవ. అబ్రహాం వెస్లీ ఎన్నికయ్యారు.

అనంతరం నూతన కమిటీ గౌరవాధ్యక్షులు డా॥ యు.దివాకర్ మాట్లాడుతూ సేవకులందరు ప్రస్తుత దినాలలో ఐక్యత కలిగి ఉండాలని, సంఘాలలో దైవికమైన, స్నేహపూర్వకమైన వాతావరణం తీసుకురావాలని, ప్రతి దైవజనుడు తన పిలుపునకు లోబడి సువార్త ప్రకటించడం ద్వారా దైవ రాజ్యం స్థాపించబడాలని కోరుకుంటున్నానన్నారు. సందేశం ద్వారా హాజరైన సుమారు 70 మంది దైవ సేవకులు ఎంతగానో ప్రోత్సహించబడ్డారు. డా॥ దివాకర్ ప్రార్థనాశీర్వాదాలతో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం ముగిసింది.

# బేతేలు బాప్టిస్ట్ చర్చి కాంపౌండ్‌వాల్ ప్రతిష్ఠాపన

**బెండపూడి**(తొండంగి మం., తూ॥గో॥జిల్లా) : బెండపూడి గ్రామంలో 19 వ శతాబ్దంలో కెనెడియన్ మిషనరీ వారిచే ప్రారంభించబడిన సంఘ పరిచర్య నానాటికీ అభివృద్ధి చెంది నూతన దేవాలయ భవనం నిర్మించబడింది. ఆ దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు అనేక సంవత్సరాలుగా సంఘం ప్రార్థిస్తున్నది. ప్రార్థనల ఫలితంగా ప్రభువు ఇప్పటికి ద్వారాలు తెరిచారు. అందును బట్టి సంఘం దేవునిని ఎంతగానో స్తుతించింది. ఈ ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం బెండపూడి గ్రామంలో దేవుని సేవ జరిగించిన కీర్తిశేషులు రెవ. తలారి అబ్రహామ్ కుమారులైన తలారి డానియేల్, శ్రీమతి అన్నామణి, వారి కుమారుల ఆర్థిక సహాయంతో దేవుడు ఇంత గొప్ప కాంపౌండ్ వాల్ నిర్మాణం జరిగించాడని, ఇట్టి గొప్ప కార్యం జరిగించిన ఈ కుటుంబమును బట్టి సంఘ కాపరి రెవ. బి.ఆర్. బెంజమిన్ మరియు సంఘ కార్యవర్గం, సంఘం కృతజ్ఞతలు తెలియపరచి దేవుని బహుగా స్తుతించారు.



# 'యేసయ్య వెలుగు' ప్రార్థనా మందిరం ప్రతిష్ఠాపన

**పాలకొల్లు** (ప॥గో॥జిల్లా) : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో 'యేసయ్య వెలుగు ప్రార్థనా మందిరం' నూతనంగా ప్రతిష్ఠించబడింది. మే 18 మంగళవారం సంఘ కాపరి బి.ఆంద్రేయ ఆధ్వర్యంలో రెవ.డేవిడ్ బ్రెన్‌హామ్(విజయవాడ) నూతన ఆలయాన్ని దేవుని మహిమార్థమై ప్రతిష్ఠించారు.

గత 11 సంవత్సరాలుగా పాస్టర్ ఆంద్రేయ స్థానిక ఏపిహెచ్‌బి కాలనీలో పరిచర్య జరిగిస్తున్నారు. స్థానిక విశ్వాసుల ప్రార్థన, ఆర్థిక సహకారంతో ఆలయాన్ని నిర్మించడంలో దేవుడు చేసిన మేలులను బట్టి దేవుని స్తుతించారు. ఇంకా ఈ ఆలయ ప్రతిష్ఠ ఆరాధనలో అపో॥ పి.గాబ్రియేల్(ఎడిటర్, సువిశేషం), ప్రీచర్ ఎస్.ఎబినేజర్, పాస్టర్ ఐ. డేవిడ్ లివింగ్‌స్టన్, పాస్టర్ దానియేలు, తదితర దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు. పాస్టర్ ఆంద్రేయ చేయుచున్న పరిచర్యల విస్తరణ కొరకు, భార్య శ్రీమతి హెప్సీబా, కుమారుడు, కుమార్తెల కొరకు ప్రార్థిద్దాం.


## 'క్రైస్తవ సమాజం'లో ప్రకటన రేట్లు

| Single Color | | Multi Color | |
|---|---|---|---|
| Ear Pannel | 500/- | Ear Pannel | 1,000/- |
| Full Page | 5,000/- | Full Page | 12,000/- |
| Half Page | 2,500/- | Half Page | 6,000/- |
| Quater Page | 1,250/- | Quater Page | 3,000/- |
| Colmn. Cm. | 30/- | Colmn. Cm. | 70/- |

50% Extra on basic rate for Front Page Ads.
25% Extra on basic rate for Back Page Ads.

For more details contact our Area Co-ordinator (or)
Regd. office: **Christhava Samajam**,11-6-26/1
Gandhinagar-2, **Narsapur-534 275**, W. G. dt., A. P
Mobile: **9963069484,** E-mail: csamajam@gmail.com

## కావలెను

'క్రైస్తవ సమాజం' పత్రిక ప్రాంతీయ ప్రతినిధులుగా, విలేఖరులుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైనవారు తమ బయోడేటాతో సంప్రదించండి. అభ్యర్థులు రక్షింపబడి బాప్తిస్మం పొందినవారై, మంచి సాక్ష్యము కలిగి ఏ సంఘానికి చెందిన వారైనా అర్హులే. ఏ విధమైన డినామినేషన్ బేధాలు లేకుండా అందరి యెడల సమదృష్టి కలిగి స్థానిక క్రైస్తవ సమాజం పట్ల సరియైన అవగాహన గల వారు మాత్రమే సంప్రదించవచ్చును. కనీస విద్యార్హత, గ్రామ ప్రాంతాలవారు ఇంటర్, పట్టణాలకు చెందినవారు డిగ్రీ చేసి ఉండాలి. ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి.

**11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275**
**ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484**


నేర్చుకోండి నేర్పించండి బైబిల్ నాలెడ్జ్ సాంగ్స్. లాగాన్ : www.jeevajalamulu.hpage.com




# గొల్ల ప్రకాశ్‌కు ఏయు డాక్టరేట్

కె. జోసఫ్ స్టీఫెన్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

ఆంధ్రా యూనివర్సిటీ 77వ స్నాతకోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మరియు రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ చేతులమీదుగా గొల్ల ప్రకాశ్ బాబు డాక్టరేట్ అందుకున్నారు. మే 15 శనివారం వర్సిటీలోని సర్ సిఆర్ రెడ్డి స్నాతకోత్సవ మందిరంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.




హిస్టరీ మరియు ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆంధ్రా యూనివర్సిటీలోని ప్రొఫెసర్ శివున్నాయుడు పర్యవేక్షణలో డా॥ ప్రకాశ్ బాబు 'గోదావరి డెల్టా మిషన్–1836–1986' క్రైస్తవ సంఘం యొక్క చరిత్రను తన పరిశోధనలో వివరించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ఆచార్యులచే పరీక్షించబడి డాక్టరేట్‌కు ఈ పరిశోధన అర్హత సాధించింది. ఒక క్రైస్తవ సంఘ చరిత్ర విశ్వవిద్యాలయ స్థాయిలో ముద్రణకు నోచుకోవడం క్రైస్తవ సమాజానికే గర్వ కారణం. డా॥ ప్రకాశ్ విశాఖ నగరంలోని ఏవిఎన్ డిగ్రీ కళాశాలలో హిస్టరీ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

ఇంకా ఈ స్నాతకోత్సవంలో భారత ప్రభుత్వ రక్షణ రంగ సలహాదారు డా॥ వి.కె. సారస్వత్, రిజిస్ట్రార్ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ప్రొఫెసర్ గొల్ల జ్ఞానమణి (డీన్, అకడమిక్ అఫైర్స్, ఏయు), ఇతర ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా॥ ప్రకాశ్‌ను బంధువులు, స్నేహితులు, రీసెర్చ్ స్కాలర్లు అభినందనలతో ముంచెత్తారు. అలాగే డా॥ ప్రకాశ్‌బాబు కు 'క్రైస్తవ సమాజం' ప్రత్యేక అభినందనలు తెలుపు తోంది.




















Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)**

# సాల్వేషన్ ఫర్ ఇండియా మరియు జీసస్ గాస్పల్ మిషన్ ఆధ్వర్యంలో

## మే 2010లో జరిగిన వాక్య పరిచర్య మరియు క్రియారూపక సువార్త కార్యక్రమాల దృశ్యమాలిక

## 'లైలా తుఫాను' ను 'లయపరచిన' పరమ తండ్రి











***'ఏలియా... ప్రార్థించగా వర్షింపలేదు, అతడు మరలా ప్రార్థించగా.... వర్షించెను.' యాకోబు 5:17 అదే నమ్మకంతో సువార్తికులు సుమంత్ కుమార్, కాపరులు, కుటుంబస్తుల ప్రార్థనలతో సభలు ఘనంగా జరిగాయి. పరమ తండ్రికి స్తోత్రములు.***

2010 మే 17,18,19 తేదీల్లో నర్సాపురం మండలం సీతారాం పురం గ్రామంలో రక్షణ సువార్త సభలు ఘనంగా జరిగాయి. ఈ సభలు కీ॥శే॥ పైడిపాటి ఆనంద కుమార్ సతీమణి శ్రీమతి రాజేశ్వరి ఆధ్వర్యంలో ఎంతో ఆత్మీయంగా జరిగాయి. మే 18,19 తేదీల్లో 'లైలా తుఫాను' వల్ల జిల్లాలోనే కాక అనేక ప్రాంతాలలో సభలు వాయిదా పడ్డాయి. కొన్ని చోట్ల జరగనూ లేదు. అయితే ఆశ్చర్య రీతిలో దైవజనులు, దైవదాసులు ప్రార్థించగా 'లైలా తుఫాను' ను దేవుడే 'లయ'పరిచి ఏ మాత్రం చినుకు పడకుండా ఆహ్లాదకర వాతావరణంలో ఎంతో అద్భుతంగా సభలు జరగడం పట్ల అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సువార్తికులు గంటా మాట్లాడుతూ 'నా తండ్రి నా పక్షముననుండగా నాకు విరోధి ఎవడు' అని గొప్ప స్వరంతో సభలో ప్రకటించారు. ఈ మూడు రోజులు సభలలో సువార్తికులు సుమంత్ కుమార్ గంటా వాక్య సందేశాలు వినిపించారు. రెవ. శ్యాం జె. వేదాల ప్రత్యేక పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. కొవ్వూరు నుండి విచ్చేసిన పాస్టర్ సాక్షి బాబు, బ్రదర్ జోసెఫ్ (రెండున్నర అడుగుల మనిషి) ప్రత్యేక సాక్ష్యాలు వినిపించారు. మే 19న సభలు అయిన అనంతరం దైవసేవకులకు నూతన వస్త్రాల పంపిణీ, పేద విధవరాండ్రకు, పేద స్త్రీ పురుషులకు నూతన వస్త్రాలు కీ॥శే॥శ్రీ పైడిపాటి ఆనంద్‌కుమార్ (ఇనెస్పెక్టర్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్) సతీమణి శ్రీమతి రాజేశ్వరి(కస్టమ్స్ డిపార్ట్‌మెంట్) అందజేశారు.

■ నర్సాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామంలో రెవ. శ్యాం జె. వేదాల సంఘ కాపరిగా ఉన్న 'జీవముగల పరిశుద్ధ దేవుని సంఘం' ఆలయ ప్రతిష్ట 2010 మే 21వ తేదిన ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణాన్ని రెవ.శ్యాం జె. వేదాల తల్లిదండ్రులు ప్రారంభించారు. ఆలయ ముఖ ద్వారాన్ని సువార్తికులు గంటా సుమంత్ కుమార్ ప్రారంభించారు. ప్రతిష్ఠా పలకాన్ని శ్రీమతి రూపా సుమంత్ కుమార్ ప్రారంభించారు. ఆల్టర్ ను రెవ.శ్యాం జె. వేదాల వియ్యంకుడు పాస్టర్ పి.బి. ప్రసన్న కుమార్(సెక్రటరీ, జె.యి.వి.ఎ, పిఠాపురం), మరో ద్వారాన్ని బ్రదర్ విజయ్ చందర్ సింగ్ (ఆంధ్రాబ్యాంక్) ప్రారంభించారు. కార్యక్రమంలో రెవ.శ్యాం జె. వేదాల మాట్లాడుతూ గంటా సుమంత్ కుమార్ ఈ ఆలయానికి పీటర్ మరియు డొన్నా(ఇంగ్లాండ్) వారిచ్చిన రూ.2,00,000/- (రెండు లక్షలు) అందజేశారని, ఇంకా అనేక మంది సహకారంతో ఈ మందిర నిర్మాణం జరిగిందని తెలిపారు. సభలో రెవ.శ్యాం జె. వేదాల, శ్రీమతి విజయ వేదాల వివాహ దినోత్సవం కూడా జరిగింది. రెవ. శ్యాం తల్లిదండ్రులు మరియు సువార్తికులు గంటా సుమంత్ దంపతులను ఘనంగా సన్మానించారు. సభ అనంతరం మంచి విందు ఏర్పాటు చేయబడింది. ఆలయ నిర్మాణంలో, సభ నిర్వహణలో సహకరించిన వారందరికీ దైవజనులు రెవ.శ్యాం జె. వేదాల కృతజ్ఞతలు తెలిపారు.

■ 'లిటిల్ ల్యాంప్స్' మరియు 'సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ' వారు మే 31న ప॥గో॥జిల్లా ఏలూరులో ఘనంగా నిర్వహించిన చిన్న పిల్లల విబియస్ చివరి రోజు కార్యక్రమంలో సువార్తికులు గంటా సుమంత్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని చిన్నపిల్లలంటే యేసయ్యకు ఎంతో ఇష్టమని విబిఎస్‌లో పిల్లలు దైవజ్ఞానాన్ని సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. సభలో 'లిటిల్ ల్యాంప్స్' డైరెక్టర్ కుమారి మేరీ తనూజ, 'సెయింట్ జాన్స్ వెల్ఫేర్ సొసైటీ' డైరెక్టర్ పెరికే వరప్రసాద్, పాస్టర్ గ్రేస్ జాన్, పాస్టర్ మార్టిన్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.















